

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 215 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 01, జూలై 2025 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# నికార్సైన కలంపై నిలువెత్తు పగలు









జర్నలిజంపై జబర్దస్తీ

పత్రిక స్వేచ్ఛపై పగలు పెరుగుతున్నాయి

జర్నలిస్టుల మరణాలపై కనికరం చూపని ప్రభుత్వాలు

తెలంగాణలో కక్ష సాధింపు చర్యలకు దిగుతున్న ఆంధ్ర వ్యాపార మీడియా

ఫుల్ టైం జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది

వ్యాపార ముసుగులో పత్రిక స్వేచ్ఛను అణిచివేస్తున్నారు

నిజం నిర్భయంగా రాస్తే కలంపై కక్షగడుతున్నారు

సమాజంలో నిజాయితీ అవినీతి ఎటువైపు నడుస్తున్నాయో ఏం తెలియడం లేదు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

సమాజంలో నిజాయితీగా పని చేస్తున్న జర్నలిస్టుల పైన నిలువెత్తు కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయని డాక్టర్ బరిగెల తీవ్రంగా హెచ్చరించారు. ధన సంపాదనకు వ్యాపారాన్ని పావులుగా వాడుకుంటూ దానికి రాజకీయాన్ని అండగా నిలుపుకొని అధికారం ముసుగులో పచ్చ మీడియా సహకారంతో సామాన్య మీడియా సంస్థలను అణిచివేసే కుట్రలు చేపడుతున్నారన్నారు. రాజకీయ విలువలను ప్రజాక్షేత్రంలో ప్రభావితం చేయడానికి ఒకే ఒక ఆయుధం "కల"మనిను దానిని నమ్ముకోని ఫుల్ టైం జర్నలిస్టులుగా వెలుగొందుతున్న పాత్రికేయులను గొంతు నొక్కేస్తూ వాళ్లు రాస్తున్న నిజాలపై మానసిక ఆర్థిక,శారీరక,దాడులను రెచ్చగొడుతున్నారన్నారు. రాజకీయపరమైన వ్యతిరేకతను ఎంతైనా కొనసాగించుకోవచ్చు గాని వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన, సత్యదూరమైన అంశాలను ప్రస్తావిస్తూ కుటుంబ సభ్యుల మనోభావాలను దెబ్బతీయొద్దన్నారు.రాజకీయంలో కొనసాగుతున్న ప్రతి ఒక్కరిపై జర్నలిజం నిజాయితీగా పని చేయాలన్నారు.ప్రజలు మంచిదో చెడేదో తెలుసుకోలేని

- మిగతా 2లో..



## అమ్మా అవి ప్రభుత్వ ఆసుపత్రులు నేను పోనూ

డెలివరీ చేసినా...పిల్లలను మార్చేస్తారు సుమా

ఇది ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వాకం

అటెండర్స్,డాక్టర్లు కుమ్మక్కు

డెలివరీ చేస్తే 2000 ఇవ్వాల్సిందే

అడు గడుగున లంచాలే ఇదే ప్రభుత్వ ఆసుపత్రుల విధానం

కోఠి మెటర్నిటీ హాస్పిటల్ నిర్వాకం

అధికారులకు ...? ఎందుకు పట్టించుకోరు...

అంటున్న రోగులు : డాక్టర్, బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

2

## పేదరికం.. పెనుభారం

ఆడబిడ్డల ఉసురు ఊరికే పోదు

ఆడవాళ్లకు అండగా నిలుద్దాం స్త్రీ జాతికి ఊతమిద్దాం

కుటుంబ పోషణల కోసం ఆగమవుతున్న ఆడవాళ్ళ బతుకులు

జీవితాలను అమ్ముకునే స్థాయికి దిగజారుస్తున్న మానవ మృగాలు

స్త్రీ జాతికి గౌరవాన్ని తెద్దాం ప్రభుత్వాల తరపున అండగా నిలుద్దాం

లక్షల కోట్ల సంపన్నులు లక్షణంగా బ్యాంకులను దోచుకుంటున్నారు

కడుపునిండా భోజనం దొరకని మహిళలు కరుడుగట్టిన మోసగాళ్ల చేతుల్లో జీవితాలు చాలిస్తున్నారు

వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ రావు

2



## రియాక్టర్ బ్లాస్ట్‌లో 12కి చేరిన మృతులు

26 మందికి గాయాలు..!!

వంద మీటర్ల దూరంలో ఎగిరి పడ్డ కార్మికులు...

కుప్పకూలిన అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్..

కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్..

సిగాచీ కెమికల్ పరిశ్రమలో ఘటన...

సీఎం రేవంత్, కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి

ఘటనా స్థలికి మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ



6

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# పేదరికం పెనుభారం

**ఆడబిడ్డల ఉసురు ఊరికే పోదు**
**ఆడవాళ్లకు అండగా నిలుద్దాం స్త్రీ జాతికి ఊతమిద్దాం**
**కుటుంబ పోషణల కోసం ఆగమవుతున్న ఆడవాళ్ళ బతుకులు**
**జీవితాలను అమ్ముకునే స్థాయికి దిగజారుస్తున్న మానవ మృగాలు**
**స్త్రీ జాతికి గౌరవాన్ని తెద్దాం ప్రభుత్వాల తరపున అండగా నిలుద్దాం**
**లక్షల కోట్ల సంపన్నులు లక్షణంగా బ్యాంకులను దోచుకుంటున్నారు**
**కడుపునిండా భోజనం దొరకని మహిళలు కరుడుగట్టిన మోసగాళ్ల చేతుల్లో జీవితాలు చాలిస్తున్నారు**
**వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ రావు**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తనువును చాలిస్తూ జీవితాలను కొనసాగిస్తున్న కుటుంబాలు దయలేని స్థితిలో ఉంటున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మనస్థాపానికి లోనయ్యారు.స్త్రీ జాతిని అత్యద్భుతంగా గౌరవించుకునే భారత దేశంలో స్త్రీ రక్షణ కరువైందన్నారు.భరతమాత ముద్దుబిడ్డ లైన భారతమాతను పేగు బంధం కోసం,కన్న పిల్లల చదువుల కోసం అదుపుతప్పిన జీవితాలను గడుపుతున్నారన్నారు. పేదరికం కారణంతో కుటుంబ పోషణకు దిక్కు లేక బడా బాబుల చేతుల్లో బలైపోతున్న మహిళలు ఎంతోమంది ఉన్నారన్నారు.పిల్లల చదువుల కోసం కుటుంబ పోషణ కోసం మహిళల స్థితి దారి తప్పక తప్పడం లేదన్నారు.లక్షల కోట్ల రూపాయలను దుబారాగా వాడుకొని బ్యాంకులకు కన్న వేసే విధంగా రుణాలు ఎగుగోట్టిన బడా వ్యాపారస్తులకు ఉన్న స్వేచ్ఛ సామాన్య జీవితాలను గడుపుతున్న భరతమాత ముద్దుబిడ్డలైన ఆడజాతి బిడ్డలకు లేకపాయనేందని తీవ్రంగా బాధపడ్డారు.స్త్రీలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయంటూ సమాజంలో స్త్రీ జాతిపై జరుగుతున్న రుగ్మతలు వెల్లడిస్తున్నాయన్నారు.కొన్నిచోట్ల ప్రభుత్వాలు కల్పిస్తున్న ఆసరాలు మహిళలకు అంతంత మాతృపు ఆదరణ లభిస్తున్నప్పటికీ ప్రస్తుత సమాజంలో ఆర్థిక ఇబ్బందుల భారం అధికంగా పెరిగిపోతుండడంతో కనీస నిత్యవసరాలను సమకూర్చుకోలేని పరిస్థితులలో కొన్ని చోట్ల మహిళలు వాల్ల అవసరాలు తీర్చుకోవడం కోసం తనువులు చాలిస్తున్నారన్నారన్నారు. పబ్బులలో విచ్చలవిడి సొమ్ముతో దుబారా ఖర్చులు పెడుతున్న యువత మత్తు పానీయాలకు బానిసై సంపదనంతా దుబారాగా ఖర్చు చేస్తున్న మనుషులు,వ్యాపారవేత్తలు,సాటి మహిళలకు సహాయ పడదామనే ఆలోచన కలగకపోవడం సిగ్గుకరమన్నారు.తల్లిదండ్రులు అక్రమంగా సంపాదిస్తున్న సొమ్ముతో జల్సాలు చేస్తున్న యువత మహిళలను లోపరుచుకుంటూ విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడుతున్నారన్నారు.ప్రతి చోట మహిళలకు జరుగుతున్న అన్యాయాల పట్ల విస్తృతమైన సమావేశాలు నిర్వహించబడుతున్నప్పటికిని ప్రయోజనం లేకుండా పోతుందన్నారు.రాష్ట్రంలో షీ టీమ్స్ కనపరుస్తున్న ప్రతిభ, ప్రత్యేక చొరవ వల్ల కొంతమంది మహిళలకు రక్షణ లభిస్తుందన్నారు.నేటి దినాల్లో మహిళలను మాయమాటలు చెప్పి లొంగదీసుకుంటూ మానసికంగా శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్న అల్లరిమూకలు లెక్కించలేనంతగా ఉన్నారన్నారు.ఈ మధ్యకాలంలో జరిగిన ఒక విచారకరమైన సంఘటన మనుషుల గుండెలను కలచివేస్తుందన్నారు.పేర్లను ఉచ్చరించకుండా పేద కుటుంబంలో ఉన్నత విద్యలు చదివిన బిడ్డల దీనస్థితి తల్లిపై అక్కాసు వెలుబుచ్చిన సంఘటన జై భీమ్ సంస్థ దృష్టికి రాగా మనోవేదనతో సమాజానికి సమాచారం అందజేస్తూ స్త్రీ జాతికి రక్షణగా నిలవండని కోరడం జరుగుతుంది.

**కొన్నికుటుంబాల కన్నీటి గాధ..**

ఆర్థిక వేదనలతో ఆగమవుతున్న అణగారిన బిడ్డల జీవితాలు. అక్షరాన్ని మింగుతున్న ఆకలి ఆక్రందనలు. బిడ్డల భవితకై వెతుకులాటలో...తనువును తాకట్టు పెట్టిన తల్లి రోదనలు. మదమెక్కిన మందమతులకు వినపడదు. ఇంతకన్నా నా బిడ్డల చదువుకు దారేది... సంపన్నుల సంకలు నాకే బ్యాంకులు పేద పిల్లల చదువులకు చిల్లర పైసలు ఇచ్చిన పాపాన పోలేదు. ఐఐటి ఎన్ఐటిలలో చదువుతున్న బిడ్డల కోసం... అమ్మ ఆగమైంది తల్లీ.. భారతి క్షమించు అమ్మా ఖరీదైనది...చదువులకు నిన్న అమ్ముకునే దుస్థితి నుండి విముక్తి కల్పించు.అణగారిన వర్గాలకు అస్తిత్వాన్ని ఇచ్చే అక్షరం ను అందని ద్రాక్షను చేసి,అందకుండా చేస్తున్న వారి అంతు తేల్చేదెవరు..? అసమానతలను అంతమొందించే వారెవరు...? అంటూ స్త్రీ జాతి పట్ల జరుగుతున్న వివక్షత,కక్ష సాధింపు,అవమానాలు, అసమానతలను నేటి సమాజం తరఫున ప్రశ్నిస్తున్నాము.ప్రభుత్వాలు మహిళలకు రక్షణగా నిలవాలి.

# నికార్సైన "కలం"పై నిలువెత్తు పగలు

మొదటి పేజీ తరువాయి

స్థితిలో లేరన్నారు.జర్నలిస్టుల కుటుంబాలకు దిక్కెవరంటూ ప్రభుత్వాలను సూటిగా అడిగారు.పలుమార్లు జర్నలిస్టుల సంక్షేమం కొరకు ప్రభుత్వాలు ఆర్థికంగా సహాయపడుతున్నప్పటికిని ఆంధ్ర జర్నలిజం వ్యాపార ముసుగులో పెత్తందారి వ్యవస్థ ఇంకా కొనసాగుతుండడంతో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లకు చెందిన సామాన్య జర్నలిస్టులు పలు రకాల బాధలను ఎదుర్కొంటున్నారన్నారు.నిజంగా ప్రస్తావించాల్సి వస్తే ఆంధ్రకు చెందిన సామాన్య జర్నలిస్టులు అటు ఆంధ్ర ఇటు తెలంగాణ కోసం ఎంతో ప్రయాసపడి ఎంతో కష్టపడి నిజాయితీగా పనిచేస్తున్నోళ్ళు లేకపోలేదన్నారు. ప్రజల మెప్పుకోసం పనిచేయాలి గాని ప్రభుత్వాలు మెప్పుకోసం నాయకుల మెప్పుకోసం కలం దూసుకుపోకూడదన్నారు.పారిశ్రామికంగా స్థిరపడ్డోళ్లు రాజకీయాలకు వస్తు రాజకీయ శక్తులుగా ఎదగడమే కాకుండా మీడియాలను స్థాపించుకుంటూ సమాజాన్ని అధికారాన్ని వాళ్ళ వాళ్ళ గుప్పిట్లో పెట్టుకుంటున్నారన్నారు.అక్రమమైన పద్ధతిలో వ్యాపార రంగాల్లో వేల కోట్లు లక్షల కోట్లు సంపాదించిన పచ్చ మీడియా వ్యాపారస్తులు సమాజం కొరకు పని చేయడం కన్నా రాజకీయ నాయకుల మెప్పు కొరకు వాళ్లు సంపాదించుకున్న ఆస్తుల సంపాదన రక్షణ కొరకు మాత్రమే పని చేస్తున్నారన్నారు.తెలంగాణలో జర్నలిజంపై ఒత్తిడి పెరుగుతుందని అధికంగా కక్ష సాధింపు చర్యలు కొనసాగుతుండడంతో సామాన్య జర్నలిస్టులు మానసిక వేదనకు మనస్థాపనకు గురవుతుండడమే కాకుండా అధిక భారమైన పని ఒత్తిడిలో జీవితాలను కోల్పోతున్నారన్నారు.ప్రభుత్వ ఉద్యోగి జీతాలతో పని చేస్తుంటే రాజకీయ నాయకులు ఇటు జీతాలు అటు వ్యాపారాలతో పని చేస్తుంటే, వ్యాపారస్తులు వ్యాపారాల్లో అధిక లాభాలు పొందుతుంటే ఫుల్ టైం జర్నలిజం కోసం జీవితాలను త్యాగం చేసుకుంటున్న పాత్రికేయులు మాత్రం పైస సంపాదన లేకుండా ప్రాణాలను పణంగా పెడుతూ వృత్తి ధర్మానికి గర్వాన్ని తెచ్చిపెడుతున్నారన్నారు.ప్రభుత్వాలు జర్నలిస్టులకు సహాయార్థంగా జర్నలిస్టుల సంక్షేమ నిధులు సంక్షేమ అభివృద్ధి కోసం పలుమార్లు హామీ లిస్తూ ఊరించి....ఊరించి....వేధిస్తున్నారన్నారు. ప్రభుత్వాలను పొగిడితేనే మేలు జరుగుతుంది తప్ప విమర్శిస్తే పతనమే తరువాయిగా కనబడుతున్నారన్నారు.ఆకాశంలో నక్షత్రాల పుట్టుకొస్తున్న నకిలీ సోషల్ మీడియా సమాజానికి చాలా ప్రమాదకరంగా....స్క్రాప్ గా మారుస్తుందన్నారు.సోషల్ మీడియాపై ఆంక్షలు లేకపోవడంతో విచ్చలవిడిగా దుర్మార్గం జరుగుతుందన్నారు.రాజకీయ నాయకులే మీడియాలు నడుపుతున్నప్పుడు రాజకీయాల ప్రభావం ప్రజలపై నిజాయితీగా ఎలా ఉంటుందన్నారు.ఒకడు తగ్గిస్తే తగ్గేది కాదు జర్నలిజం విలువ అంటూ గర్వంగా చెప్పుకొచ్చారు.మంచిని ప్రభావితం చేయడం కోసం జర్నలిస్టు సంఘాలు ఐక్యవేదికగా ఏర్పడినప్పటికిని పారిశ్రామికవేత్తలు కొనసాగిస్తున్న పచ్చ మీడియా వల్ల జర్నలిస్టుల ఐక్య ఉద్యమాల ప్రభావం సన్నగిల్లుతుందన్నారు.వ్యాపారస్తులను వాళ్ల వాళ్ల ఆస్తుల నిరూపణల ఆధారంగా మీడియా నడుపుకునే హక్కులను పూర్తిగా తొలగించాలన్నారు.జర్నలిజం స్వేచ్ఛపై రాజ్యాంగ విరుద్ధమైన కేసులు కడుతుండడం ఒకరకంగా చెప్పాలంటే జర్నలిస్టుల హక్కులను పూర్తిగా కాలరాస్తున్నారన్నారు.తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టుల జీవితాలు లోతైన దయనీయమైన స్థితిలో కొనసాగుతున్నాయన్నారు.అక్రమ కేసులతో భయపెట్టిస్తున్నారే తప్ప ఫుల్ టైం జర్నలిస్టుల పక్షాన సహకారంగా నిలుస్తున్న ప్రభుత్వాలు చాలా తక్కువన్నారు.దేశ వ్యవస్థ నాశనానికి అధికార దుర్బుద్ధి ప్రధాన కారణమన్నారు.నిక్కార్సైన జర్నలిస్టులు ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారని నేటి సమాజాన్ని సన్మార్గంలో నడుపుతున్నది ముమ్మాటికి సామాన్య జర్నలిస్టులేనని కితావిస్తూ మనస్ఫూర్తిగా అభినందించారు.ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమానికి సహకరించకపోయిన పరవాలేదు గాని అవమానకరంగా హీనంగా పరిగణిస్తూ వేధింపులకు గురిచేయడం అక్రమంగా కేసులు పెట్టడం జర్నలిస్టులపై దాడులు చేస్తుండడం కఠినమైన చర్యల కింద పరిగణిస్తూ ప్రభుత్వాలు నిజాయితీని కనపరచుకోవాలన్నారు.

# అమ్మా అవి ప్రభుత్వ ఆసుపత్రులు నేను పోనూ

**డెలివరీ చేసినా...పిల్లలను మార్చేస్తారు సుమా**
**ఇది ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వాకం**
**అటెండర్స్,డాక్టర్లు కుమ్మక్కు**
**డెలివరీ చేస్తే 2000 ఇవ్వాల్సిందే**
**అడు గడుగున లంచాలే ఇదే ప్రభుత్వ ఆసుపత్రుల విధానం**
**కోఠి మెటర్నిటీ హాస్పిటల్ నిర్వాకం**
**అధికారులకు ...? ఎందుకు పట్టించుకోరు...అంటున్న రోగులు**
**డాక్టర్, బరిగెల శివ**
**జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్**

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

వైద్య వ్యవస్థలో రోజు రోజుకు గందరగోళ పరిస్థితులు కన్పిస్తున్నాయి.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం చేస్తే రూ.2000 డబ్బులు ఇవ్వకపోతే పిల్లాడిని ఇవ్వము..ఏం చేసుకుంటారో చేసుకో అని బయటపెట్టిస్తున్నారు..కోటి ఆశలతో 9 నెలలు మోసిన జన్మనిచ్చిన తల్లికి ప్రభుత్వ ఆసుపత్రులు శోకంగా మారాయి. ప్రశ్నించలేని పరిస్తితి.ఏమైనా అంటే పిల్లలను మార్చేస్తారని భయం.వేరే వాళ్ళని పెంచుకోలేరు కదా...అమ్మ స్థానంలో ఉండి..డబ్బు రాక్షసులుగా ప్రవర్తిస్తున్న ఆయమ్మలు..పైసలు లేకున్న కాళ్ళ వేళ్ళ పడి పైసలు కట్టాల్సిందే.అసలే ప్రభుత్వ ఆసుపత్రి.గతంలో లాగే గర్భిణీలకు రూ.15000 ఇస్తారని,ఆదుకుంటారని చేరితే ఇబ్బందులకు గురిచేస్తున్నారు.. అసలే ప్రైవేట్ ఆసుపత్రులు ఆస్తులు తాకట్టు పెట్టుకుంటాయని,భయంతో ప్రభుత్వ ఆసుపత్రులలో చేరితే వాళ్ల నిర్వాకం అంతా ఇంతా కాదు. రోగులు చేరాలంటే లంచాలకు బయటపడాలి వస్తుంది.




**అడుగడుగున లంచాలే..**

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం కోసం చేరిన మహిళలు అడుగడుగున లంచాలు ఇబ్బంది పెడుతున్నాయి. ఏమంటే ఇష్టంతో ఇవ్వమంటారు. లేదంటే బయటపడ్టిస్తారు. మీకు ఎవడు సర్వీస్ చేస్తాడో చూస్తా అని భయపట్టిస్తారు.ప్రసవం నుండి...బెడ్ ఎక్కినంత వరకు. పైసలే... టాయిలెట్ క్లీన్ చేసిన పైసలే, చుట్టలొస్తే పైసలే,లోపలికి రావాలన్న పైసలే, బోర్డుమీద లంచాలు తీసుకుంటే అధికారులకు ఫిర్యాదు చేయండి అని ఉంటోంది కానీ..అధికారుల కనుసన్నల్లోనే ఇదంతా .. గర్భిణీ స్త్రీనీ బయటకు పంపాలన్న గేటు దగ్గర కొబ్బరి కాయ కొట్టాలన్నా రూ. 100 ఇవ్వాల్సిందే లేదంటే గేటు తెరుచుకోదు.ఇదేనా ప్రభుత్వం తీరు అని పేద ప్రజల ఆవేదన చెందుతున్నారు. పైసలు ఇస్తేనే గేటు దాటిస్తాం లేదంటే బండ బూతులు తిడతారు.

**శుభ్రత లేని ఆసుపత్రులు..**

రోజుకు మూడు సార్లు ఊడ్చిన మూలకు పడ్డ చెత్త, రూమ్ నిండా బొద్దింకలే.. అసలే బాలింతలు రొండు,మూడు రోజుల చిన్నారులు,ఏదైనా రోగమొస్తే ఇక అంతే పరిస్తితి. ప్రభుత్వ ఆసుపత్రులు ఎరుగని నాణ్యమైన వైద్యం.

**ఇష్టా రాజ్యాంగ సిబ్బంది, డాక్టర్ల తీరు..**

ప్రభుత్వ అధికారంలోకి రాగానే సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించిన ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను కట్టడి చేయలేక పోతుంది.ఇష్టారీతిన వాళ్ళ టైం లు వస్తూ రెండు గంటలు డ్యూటీ చేసి వెళ్తున్నారు.

# జెసి ప్రభాకర్ రెడ్డి గుండా రాజకీయం

**కోర్టు అనుమతి ఉన్నా తాడిపత్రిలోకి రానీయరా**
**జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన కేతిరెడ్డి తదితరులు**

అనంతపురం,జూన్ 30(జై భీమ్ న్యూస్):

తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిపై జిల్లా ఎస్పీకి వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు. కోర్టు అనుమతి ఇచ్చినా తాడిపత్రి లోకి రానీయడం లేదంటూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాను తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చిందని.. తగిన భద్రత కల్పించాలని రెండు మాసాల కిందటే హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను రపా.. రపా.. నరుకుతానంటూ జేసీ బెదిరిస్తున్నారని... తనకు మద్దతుగా నిలిచిన వారిపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ మేరకు సోమవారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్.. ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా జేసీపై ఎస్పీ జగదీష్‌కు వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు. హింసకు పాల్పడుతున్న టీడీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేయలేదన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ముండమోపి రాజకీయాలు చేస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాడిపత్రిలో ప్రశాంత వాతావరణం ఉండేదన్నారు. ఆఎ÷--టాñ్ర మున్సిపల్ ఛైర్మన్ జేసీ చెబితే పోలీసులు నడుచుకోవటం హాస్యాస్పదమన్నారు. తనపై చేస్తున్న ఆరోపణలపై జేసీ ప్రభాకర్ రెడ్డితో బహిరంగ చర్చకు సిద్ధమని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సవాల్ విసిరారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు దుర్మార్గమని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాలు జారీ చేసినా పోలీసులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఆ కార్యక్రమం నిర్వహించాల్సి ఉందని.. కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రి నియోజకవర్గంలోకి వెంటనే అనుమతించాలని డిమాండ్ చేశారు. తాడిపత్రి లో నియంత పాలన జరుగుతోందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై ఆంక్షలు ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వాలని అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు.

# కర్ణాటకలో సిఎం మార్పు వ్యవహారం

**అంతా అదిష్టానం చేతిలో ఉందన్న ఖర్గే**

బెంగళూరు,జూన్ 30(జై భీమ్ న్యూస్):

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు జరగనుందని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు సీఎం పగ్గాలు కట్టబెట్టబోతున్నారని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. రాజధాని బెంగళూరులో మీడియా ఈ అంశంపై ప్రశ్నించడంతో ఆయన సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రి మార్పు అంశం పార్టీ హైకమాండ్ చేతిలో ఉందని, పార్టీ హైకమాండ్‌లో ఏం జరుగుతుందనే విషయాన్ని ఏ ఒక్కరూ బయటికి చెప్పరని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఈ విషయంలో చర్య తీసుకునే హక్కు హైకమాండ్‌కు మాత్రమే ఉందని, కాబట్టి విషయాన్ని హైకమాండ్‌కే వదిలేద్దామని చెప్పారు. దీనిపై ఎవరూ అనవసరమైన సమస్యలు సృష్టించవద్దని ఆయన కోరారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు వార్తలు నిజమేనా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఖర్గే పైవిధంగా స్పందించారు. డీకే శివకుమార్ కర్ణాటక సీఎం కాబోతున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం అదే విషయం చెప్పడంచర్చనీయాంశంగా మారింది. మరో రెండుమూడు నెలల్లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని హుస్సేన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం హైకమాండ్ శివకుమార్ గురించే యోచిస్తోందని అన్నారు. డీకే శివకుమార్‌కు అత్యంత సన్నిహితుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది.

# లిక్కర్ కేసులో మరో పరిణామం

**ఇండోర్‌లో బాలాజీ అరెస్ట్**

విజయవాడ,జూన్ 30(జై భీమ్ న్యూస్):

ఆంధ్రప్రదేశ్‌లో పొలిటికల్ హీట్ పెంచుతున్న ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి..ఈ కేసులో నిందితులుగా ఉన్న బాలాజీ, నవీన్‌లను సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.. ఎన్నికల సమయంలో తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కి రూ.8.20 కోట్ల రూపాయలు తరలించినట్టు బాలాజీపై ఆరోపణలు ఉండగా.. ఇండోర్ లో బాలాజీని సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలాజీ లోకేషన్ ఆధారంగా ఇండోర్ వెళ్లిన సిట్ బృందం.. అతడిని పట్టుకుంది.. ఇక బాలాజీతో పాటు నవీన్‌ను కూడా అదుపులోకి తీసుకుంది.. ఆ ఇద్దరు నిందితులను ఇండోర్ నుంచి విజయవాడ తరలిస్తున్నారు సిట్ అధికారులు.. కాగా, లిక్కర్ కేసులో సిట్ అధికారులు దూకుడు చూపిస్తున్నారు.. ఇతర రాష్ట్రాలతో పాటు.. ఇతర దేశాల్లో ఉన్నవారిని కూడా అరెస్ట్ చేయడంపై దృష్టి సారించారు.. ఇప్పటికే అరెస్ట్ అయిన నిందితులు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా.. విదేశాల్లో ఉన్న లింక్ లపై కూడా ఫోకస్ పెట్టారు సిట్ అధికారులు.. మరోవైపు, తాజాగా అరెస్ట్ అయిన నిందితులను మరింత లోతుగా ప్రశ్నించేందుకు సిట్ అధికారులు ప్రయత్నిస్తున్నారు.. దీని కోసం కోర్టుల అనుమతి తీసుకుంటున్నారు..

# సిఎస్ నేతృత్వంలో సహాయక చర్యల కమిటీ

**నేడు ఘటనా స్థలానికి సిఎం రేవంత్**

హైదరాబాద్,జూన్ 30(జై భీమ్ న్యూస్):

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు ఆరా తీసారు. సంఘటనా స్థలాన్ని మంగళ వారం సందర్శించనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలో సహాయకచర్యల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో సభ్యులుగా డీఆర్‌ఎఫ్ స్పెషల్ సీఎస్, కార్మిక శాఖ సీఎస్‌ను నియమించారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను కమిటీ సిఫార్సు చేయనుంది. మరోవైపు క్షేత్రస్థాయిలో జరుగుతున్న సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సీఎం ఆరాతీస్తున్నారు. తాజా పరిస్థితులను మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌లను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఉదయం 10గంటలకు ఘటనాస్థలికి సీఎం వెళ్లనున్నారు.

# సంపాదకీయం

## స్వామినాథన్ సిఫార్సులపై నిర్లక్ష్యం!

దేశంలో ఉత్పత్తికి సంబంధించిన అన్ని సరకులకు, సామగ్రికి లాభసాటి ధరలను నిర్ణయించి అమ్ముకొనే స్వేచ్ఛ వాటి ఉత్పత్తిదారులకు వుండగా, ఒక్క వ్యవసాయ ఉత్పత్తుల విషయంలోనే రైతుకు అటువంటి స్వేచ్ఛ లేకపోడం దారుణం. అన్నదాతలు చేసుకున్న పాపామో ఏమో కానీ మద్దతు ధరల కోసం ఏటా ఎదురుచూపులే. అన్యాయంగా రైతుల శ్రమ మీద దళారులు బాగు పడుతున్నారు. పంటలు పండించిన రైతులు మాత్రం రోజురోజుకీ కుంగిపోతున్నారు. ఈ దుస్థితి తొలగా లంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన విధంగా అసలు ఖర్చుకి రైతు ఇంటిల్లిపాది చేసే శ్రమ విలువ ను కూడా చేర్చి ఆ మొత్తానికి ఒకటిన్నర రెట్లు మద్దతు ధరగా నిర్ణయించవలసి వుంది. రైతు కోసం ఏదైనా చేస్తామంటారు గాని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు యధాతథంగా ఇంత వరకు అమలు చేయలేక పోతున్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సాగుచట్టాలను రద్దు అయ్యాయి. కానీ రైతులకు ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదు. వ్యవసాయాన్ని ఆదాయం వచ్చేలా తీర్చిదిద్దుతామన్న హామీ మేరకు నిర్ణయాలు తీసుకోవడం లేదు. మోడీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు దాటాయి. సాగుచట్టాలను రద్దు చేయాలని ఉద్యమిస్తే ,ఉద్యమ ఉధృతికి తాళలేక చివరికి వాటిని ఉపసంహరించుకొంటున్నట్టు మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ దేశానికి క్షమాపణలు చెప్పుకొన్నారు. ఏడాదిపాటు రైతులు ఉద్యమించడం వల్ల ఎందరో బలయ్యారు. దీనిపై కించిత్తు కూడా విచారం వ్యక్తం కాలేదు. ఈ సందర్భంగా మొత్తం 23 పంటలకు మద్దతు ధరల హామీ ఇస్తూ చట్టాన్ని చేయాలన్న అన్నదాతల అసలు డిమాండ్ ఇంత వరకు నెరవేరలేదు. దీనిపై చర్చలు జరిపి చట్టాన్ని తెస్తామని ఇచ్చిన హామీని ప్రధాని మోడీ ప్రభుత్వం మరిచిపోయింది. ఇతర అ బహుళజాతి కంపెనీలకూ ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. నిజానికి కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం అయ్యేది. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయా నికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకోవాలి.. సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇవ్వాలి. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయభూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసు కనుక అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. అయితే రైతులను ఓటు బ్యాంకుగా చూడడం అలవాటు చేసుకున్న పాలకులు వారిని దేశంలో ఆర్థికరంగంలో కీలకమైన వ్యక్తులుగా చూడడం లేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. అయితే అలాంటిదేమీ లేకపోగా కంటితుడుపు చర్యలతో కాలం నెట్టు కొస్తున్నారు. దేశంలోని రైతుల అందరి ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రధాని మోడీ చేసిన వాగ్దానం మరచిపోయారు. సంస్థాగత రుణాలు అందుబాటులో లేక, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దయాదాక్షిణ్యాల మీద ఆధార పడుతున్నందున రైతులు సాగు మీద సంపాదిస్తున్న దానికి, తీర్చవలసిన అప్పుకి లంకె కుదరడం లేదు. వ్యవసాయ ఆదాయానికి మించి అప్పులు పేరుకుపోడంతో వున్న ఎకరా, అర ఎకరా భూమిని అమ్ముకొని కౌలు రైతులుగానో, వ్యవసాయ కార్మికులుగానో మారి పోతున్న రైతులు దేశంలో ఎంతో మంది వున్నారు. ఆడపిల్ల పెళ్ళి చేయలేక ఉరి తాడును ఆశ్రయిస్తున్న వారున్నారు. రైతులకు ఇంత చేశాం, అంత చేశాం అని చెప్పుకొనే కేంద్ర ప్రభుత్వం 2020 ఆగస్టు నుంచి 2021 డిసెంబర్ వరకు దాదాపు ఏడాదిన్నర కాలం ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చరిత్రాత్మక మైన రైతు ఉద్యమం వల్ల రైతులకు గట్టిగా చేసిందేమీ లేదు. మూడు నల్ల చట్టాలను వారి ముందు ఉరి తాళ్ళ మాదిరిగా వేలాడ దీసి రెచ్చగొట్టి ఉద్యమంలోకి లాగిన తీరును దేశం ఇంకా మరచిపోలేదు. ఈ క్రమంలో మద్దతు ధరలు మరింతగా పెరగాలి. వ్యయసాయానికి ప్రధాన్యం ఇవ్వాలి. వారికి కావాలసిన వసతులను సమకూర్చి దేశంలో దీనిని అగ్రగామిగా నిలబెట్టాలి. అంతేకా కుండా... ఆదాయవనరుగా తీర్చిదిద్ది నిరుద్యోగాన్ని నిర్మూలించేలా చేయాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను మరింతగా ప్రోత్సహించాలి. అప్పుడే వ్యవసాయం బతికిబట్ట కలదు. తాజాగా చెరుకుకే కాకుండా మిగతా పంటలకు కూడా మద్దతు ధరలను పెంచాలి. వ్యవసాయానుబంధ రంగాల్లో పరిశ్రమలను ప్రోత్సహించి ఉపాధికి బాటవేయాలి. అలాగే ఈ రంగాలకు విరివిగా తక్కువ వడ్డీలకేరుణాలు ఇవ్వాలి. అప్పుడే వ్యవసాయరంగం కూడా పురోగించగలదు. నిరుద్యోగ సమస్యా తీరగలదు. దేశీయంగా వాణిజ్య పంటలకు ఎగుమతి ప్రోత్సాహకాలను కూడా అందించగలగాలి. బహుముఖంగా అభివృద్ధి చేస్తేనే అటు వ్యవసాయం పురోగమించగలదు. ఇటు నిరుద్యోగం మాసిపోగలదు.

## రైతులందరికీ కిసాన్ పథకం

**ఆత్మహత్యల నిరోధనానికి చర్యలు**

**న్యూఢిల్లీ,జూన్30(జై భీమ్ న్యూస్):**

దేశంలో 90 కోట్లకు మించి రైతు కుటుంబాలు వున్నట్లుగా ఓ అంచనా ఉంది. ప్రధాని కిసాన్ పథకం కింద ఏడాదికి మూడు సమాన వాయిదాల్లో రూ. 6000 నగదు ఇచ్చే పథకం అమలు చేస్తున్నారు. అయితే కేవలం 10.74 కోట్ల కుటుంబాలకే ఇది అందుతున్నట్లుగా తెలుస్తోంది. అంటే కేవలం 10 శాతం రైతు కుటుంబాలే ఈ కనీస లబ్దిని పొందుతున్నాయి. 2016లో ప్రారంభించిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం పరిమిత సంఖ్యలోని రైతులకే వర్తిస్తున్నది. రైతుల కోసం ఉద్దేశించిన 17 పథకాలకు 202021 ఆర్థిక సంవత్సరంలో రూ. 17,540 కోట్లు కేటాయించగా, అందులో రూ. 5,787 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంటే మొత్తం బడ్జెట్ కేటాయింపులో 33శాతం మాత్రమే ఖర్చు అయింది. ఇందులో మూడు పథకాల కింద ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదని సమాచారం. రైతు సంక్షేమం కోసం ఆచరణలో ఇంత తక్కువ స్థాయి కృషి జరుగుతున్నప్పుడు వారి ఆదాయం ఏ విధంగా రెట్టింపు అవుతుందో అర్థం కాని విషయం. 2019లో దేశ వ్యాప్తంగా కనీసం 5,957 మంది రైతులు ఆత్మహత్య చేసుకొన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. రోజుకి సగటున 16 మంది రైతులు ప్రాణత్యాగం చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2014 నుంచి 2020 వరకు గల ఆరు సంవత్సరాల్లో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా జరిగినట్టు వెల్లడైంది.దీనిపై కారాణాలు వెతికి ఆత్మహత్యలను నిర్మూలించే చర్యలకు ఉపక్రమించడం లేదు. దీంతో వ్యవసాయంలో కాలం కలసిరాకనో..పంటలు పండినా మద్దతుధరలు లేకనో..చేసిన అప్పులు తీర్చలేక రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. వీటిపై తక్షణం దృష్టి సారించాల్సి ఉంది.

# కలవరపెడుతున్న వర్షాభావ పరిస్థితులు

**నదుల అనుసంధానంపై కానరాని చిత్తశుద్ధి**
**పర్యావరణ పరిరక్షణలో పాలకుల నిర్లక్ష్యం**

**న్యూఢిల్లీ,జూన్30(జై భీమ్ న్యూస్):**

వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ది చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయటపడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధా నించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. దేశ జనాభా పెరుగుతున్న క్రమంలో మన వ్యవసాయాన్ని బలోపేతం చేసుకునే దిశగా ఆలోచనలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపని గా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు.



## వైద్యో నారాయణో హరిః

**నేడు జాతీయ వైద్యుల దినోత్సవం**

**న్యూఢిల్లీ,జూన్30(జై భీమ్ న్యూస్):**

వైద్యో నారాయణో హరిః అన్నది ఆర్యోక్తి. వైద్యుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడితో సమానం. ఎందుకంటే ప్రాణాపాయం నుంచి మనలను గట్టెక్కించేది అతడే గనుక. మనం భూమి మీద రావడానికి ముందే డాక్టర్ సహాయం అవసరమవుతుంది. మనం పుట్టి, పెరిగి పెద్దయ్యాక కూడా వైద్యుని సహకారం ఖచ్చితంగా ఉంటుంది. అందుకే వైద్యోనారాయణ హరి అని అంటుంటారు పెద్దలు.. మనకు ఏ చిన్న రోగమొచ్చినా దాన్ని చిటికెలో నయం చేసే ఆపద్బాంధవుడు వైద్యుడే. మనలో ఎవరికైనా ప్రాణాపాయం కలిగినప్పుడు మన ప్రాణాల్ని కాపాడేందుకు శాయశక్తులా కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తారు. అంతేకాదు మనలోని మానసిక స్థితిని బట్టి, మన ప్రవర్తనకు తగ్గట్టు వ్యవహరిస్తారు. మనకు ఎలాంటి బాధ కలగకుండా మనకు చికిత్స చేసేందుకు ప్రయత్నం చేస్తారు. మనం వ్యాధి నుండి త్వరగా కోలుకునేలా చేస్తారు. ఒకవేళ మనం వ్యాధి నుండి బయటపడలేని స్థితిలో ఉంటే, మిగిలిన జీవితాన్ని హాయిగా గడిపేందుకు వారి వంతు ప్రయత్నం చేస్తారు. ఇంతటి గొప్ప యోధులని గుర్తు చేసుకునేందుకే డాక్టర్స్ డే జరుపుకుంటారు. అయితే ఈ వైద్య దినోత్సవాన్ని డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ జయంతి రోజునే జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ బిధన్ చంద్ర రాయ్‌ను స్మరించు కునేందుకు జులై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకోవాలని, 1991 సంవత్సరంలో కేంద్రం నిర్ణయించింది. ఆయన ఒక గొప్ప వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొన్న సమర యోధుడు. శాసన ఉల్లంఘన ఉద్యమంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారు. డాక్టర్ బిదన్ చంద్ర రాయ్, పశ్చిమ బెంగాల్‌కు రెండో ముఖ్యమంత్రిగా కూడా పని చేశారు. వైద్య రంగంలో ఎన్ని మార్పులకు శ్రీకారం చుట్టారు. తన జీవితాన్ని వైద్యరంగానికి అంకితమిచ్చారు. జులై ఒకటో తేదీన ఆయన జన్మించారు.. అయితే అదే రోజున ఆయన మరణించడం విశేషం. అందుకే మనదేశంలో ఆయన జ్ఞాపకార్థం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆయన వైద్య రంగంలోనే కాదు, రాజకీయాల్లో చాలా కీలక పాత్ర పోషించారు. 1947 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ గా కూడా పని చేశారు. 1948 సంవత్సరంలో జనవరి 23వ తేదీన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సామాన్య ప్రజలకు సైతం వైద్యం అందుబాటులో ఉండేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారు. కలకత్తాలో అనేక మెడికల్ కళాశాల లను ఏర్పాటు చేశారు. అంతేకాదు తను కలకత్తా కార్పొరేషన్ మేయర్ గా ఉన్న సమయంలో ఉచిత విద్య, ఉచిత వైద్య సేవలు, మంచి రోడ్లు, విద్యుత్ దీపాలు, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూశారు. బెంగాల్ సిఎం అయ్యాక లా అండ్ ఆర్డర్ పై కూడా పూర్తిగా పట్టు సాధించారు. 1961లో తన ఇంటిని కూడా పేద ప్రజల కోసం విరాళంగా ఇచ్చేశారు. అదే ఏడాది అంటే 1961 ఫిబ్రవరి 4వ తేదీన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డును ప్రకటించింది.

## లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

**చెవిరెడ్డి, వెంకటేశ్ నాయుడకుల పోలీస్ కస్టడీ**

**విజయవాడ,జూన్ 30(జై భీమ్ న్యూస్):**

వైసిపి హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేష్ నాయుడులను మూడు రోజులపాటు సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఏసీబీ కోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే తమకు ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ కోర్టును సిట్ కోరింది. కానీ వీరిని విచారించేందుకు మూడు రోజుల కస్టడీకి మాత్రమే అనుమతి ఇస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో జులై 1 నుంచి 3వ తేదీ వరకు వీరిద్దరిని సిట్ అధికారులు విచారించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు వీరిని విచారించాలని ఆ ఆదేశాల్లో న్యాయమూర్తి స్పష్టం చేశారు. మరోవైపు ఇదే లిక్కర్ స్కామ్‌లో చెవిరెడ్డి భాస్కరరెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. అతడు పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టేసింది. ఈ లిక్కర్ స్కామ్ కేసులో ఏ 39గా మోహిత్ రెడ్డి ఉన్న సంగతి తెలిసిందే. ఇంకోవైపు జైలు ప్రాంగణంలోని ఆలయానికి ప్రతి రోజు 10 నిమిషాలు వెళ్లేందుకు చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది.

## ఉమ్మడి పౌరస్మృతిపై కానరాని కదలిక

**ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చిస్తారా**
**మరోమారు ప్రజల్లో మొదలైన చర్చ**

**న్యూఢిల్లీ,జూన్30(జై భీమ్ న్యూస్):**




ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును తీసుకుని రాగలదా అన్నచర్చ సాగుతోంది. దీనిపై ఏకాభిప్రాయం మాత్రం రాదని విపక్షాల తీరును బట్టి తెలుస్తోంది. విపక్షాలు కూడా ఈ విషయంలో తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నాయి. అనంతరం దీనిని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదించడం ద్వారా ముందుకు తీసుకుని రావాన్న ప్రయత్నాలు సాగడం లేదు. ఇప్పటికే దీనిపై అనేక రాజకీయ పక్షాలు విమర్శల దాడిని పెంచాయి. అయితే గత సార్వత్రిక ఎన్నికలకు ముందే దీనిని తీసుకుని వస్తారని అనుకున్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలైలో ప్రారంభం కాబోతున్నాయి. ఉమ్మడి పౌరస్మృతి బిల్లును ఈ సమావేశాల్లోనే పార్లమెంటుకు సమర్పించి, అనంతరం దానిని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదించే అవకాశం ఉందని అంటున్నారు. సిబ్బంది, ప్రజా సమస్యలు, న్యాయ వ్యవస్థకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం షెడ్యూలు ప్రకారం, లా కమిషన్, లీగల్ అ÷ర్స్, న్యాయ మంత్రిత్వ శాఖలలోని లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్స్ ప్రతినిధుల అభిప్రాయాలను స్వీకరిస్తుంది. దేశంలోని అన్ని వర్గాలవారికి, ప్రతి ఒక్కరికీ ఒకే చట్టం అమలు కావాలని గతంలో మోడీ పదేపదే చెప్పారు. ఈ సున్నితమైన అంశంపై ముస్లింలను కొందరు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. యూసీసీని తీసుకురావాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న వారు మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నారన్నారు. ఒక దేశం రెండు రకాల వ్యవస్థలను ఎలా అమలు చేయగలదని ప్రశ్నించారు. బీజేపీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల్లో యూసీసీ కూడా ఉన్న సంగతి తెలిసిందే. భారత రాజ్యాంగంలోని అధికరణ 44 కూడా ఉమ్మడి పౌర స్మృతిని తీసుకురావాలని చెప్తోంది. మోదీ వ్యాఖ్యలతో గత రెండుమూడేళ్లుగా యూసీసీపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.కాంగ్రెస్ సహా కొన్ని ప్రతిపక్ష పార్టీలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, మణిపూర్ హింసాకాండ వంటి సమస్యలు ఉన్నాయని, ఈ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే మోదీ యూసీసీ అంశాన్ని లేవనెత్తుతున్నారని దుయ్యబడుతున్నాయి. ఉమ్మడి పౌర స్మృతి అమల్లోకి వస్తే వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం వంటి అంశాల్లో దేశంలోని ప్రజలందరికీ ఒకే రకమైన నిబంధనలు వర్తిస్తాయి. ప్రస్తుతం హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు, సిక్కులకు వేర్వేరు వ్యక్తిగత చట్టాలు అమలవుతున్నాయి. హిందూ చట్టాల ప్రకారం తల్లిదండ్రుల ఆస్తిలో వారసత్వ హక్కులు పురుషులతో సమానంగా మహిళలకు కూడా ఉన్నాయి. క్రైస్తవులకు వర్తించే చట్టం ప్రకారం క్రైస్తవ మహిళలకు ముందుగా నిర్ణయించిన వాటా మాత్రమే లభిస్తుంది. పిల్లలు, ఇతర బంధువులు ఉండటాన్ని బట్టి ఈ వాటా ఉంటుంది. పారశీక మతానికి చెందిన మహిళ తన భర్త మరణించినట్లయితే, తన పిల్లలతో సమాన వాటాను పొందవచ్చు. ముస్లిం మహిళలకు తమ తండ్రి ఆస్తిలో పురుషులకు లభించే వాటాలో సగం లభిస్తుంది. అంతేకుండా చట్టాలు సమానంగా ఉంటాయి. అయితే దీనిని తీసుకుని రావడం ఎంతవరకు విజయం సాధిస్తుందన్నదే ప్రశ్న.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం యూనివర్సిటీ భూములలో కేటాయించవద్దు






**యూనివర్సిటీ భూములను కబ్జా కోరాల నుండి రక్షించి చుట్టూ ప్రహరీ నిర్మించాలి**
**అన్యక్రాంతమవుతున్న యూనివర్సిటీ భూములను కాపాడాలని పరిపాలన భవనం ముందు విద్యార్థి సంఘాల ధర్నా**
**ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పరీక్షల నియంత్రణ అధికారికి అందచేసిన విద్యార్థి సంఘ నాయకులు**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ యూనివర్సిటీకి చెందిన భూములను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కొరకు కేటాయిస్తూ కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈరోజు వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల బాధ్యులు ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, పిడిఎస్యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, బిఆర్ఎస్వి యూనివర్సిటీ ఇంచార్జి జెట్టి రాజేందర్, పిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జయసూర్య, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు శివ, ఎఐడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధు, ఎస్ఎస్యు జిల్లా అధ్యక్షులు సాయి లు మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి యూనివర్సిటీ భూములను కేటాయించడానికి పాలకమండలి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, యూనివర్సిటీ అధికారులను వారు డిమాండ్ చేసారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలనీ, గతంలో అన్యక్రతానికి గురైన యూనివర్సిటీ భూములను తిరిగి స్వాదినపర్చుకోని, హద్దులు నిర్ణయించి యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నీ ఏర్పాటు చెయ్యడం ఆహ్వానించ దగ్గ విషయమే కానీ, దానికీ యూనివర్సిటీ భూములను కేటాయించడం వలన యూనివర్సిటీకీ భవిష్యత్తులో కొత్త నిర్మాణాలు చేపట్టడానికి భూమి కొరత ఏర్పడి నూతన భవనాల నిర్మాణానికి ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నందున ఇట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేసారు. గతంలో కబ్జాలకు గురైన యూనివర్సిటీ భూములను స్వాధీనం చేసుకుని యూనివర్సిటీకి అప్పచెప్పవలసిన యూనివర్సిటీ అధికారులు, ప్రభుత్వ అధికారులు ఆ విధంగా కృషి చేయకుండా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చాలా ప్రాంతాలలో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీను యూనివర్సిటీ భూములలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టడం చాలా దుర్మార్గమని వారన్నారు. ఈనెల 17వ తేదీన యూనివర్సిటీ భూములను ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కొరకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ ఆమోదించిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని యూనివర్సిటీ భూములను పరిరక్షించాలనీ, లేని యెడల విద్యార్థి సంఘాలు, విద్యార్థుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. అలాగే ఈ ధర్నా కార్యక్రమంలో ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, డీఎస్ఎ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అజయ్, బిఆర్ఎస్వి నాయకులు పస్తం అనిల్, కొత్తూరు రోహిత్, పాలబోయిన రాజు, జువాజీ, శ్రీజిత్ లు మాట్లాడిన తదనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి కట్ల రాజేందర్ కి వినతి పత్రాన్ని అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనీ ధర్నానీ విజయవంతం చేశారు.

# సంక్షోభంలోను సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం

**ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి గౌరవిస్తున్నాం**
**ఇదిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు,సంక్షేమ పథకాలను చేరని గడప లేదు**
**ఇందిరమ్మ ఇల్లు - ప్రతి పేద కుటుంబానికి ఆశ్రయంగా మారుతున్న ప్రజా ప్రభుత్వ సంకల్పం**
**800 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని...**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ఆర్థిక సంక్షోభం, అస్థిరతల మధ్య కూడా సంక్షేమ పథకాలను నిలకడగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం మనది అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ అంబేద్కర్ భవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 800 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర్ మేయర్ గుండు సుధారాణి, నగర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇలా అన్నారు. గత పాలకుల భాద్యతాహీన పాలన వల్ల ఆర్థికంగా దెబ్బతిన్నా, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో మాత్రం తడబడలేదు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి పేద కుటుంబానికి మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నాం.ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3,500 ఇళ్లను కేటాయించగా, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కఠినమైనదై ఉన్నా ఇప్పటివరకు 2,000 మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. మిగిలిన అర్హులు తమ వివరాలతో ప్రజాప్రతినిధులను లేదా సంబంధిత అధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, గతంలో ఎన్నో దఫాలుగా చేసిన ప్రయత్నాలు ఫలించినందుకు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ద్వారా తమ కుటుంబానికి గౌరవభరితమైన జీవితం ప్రారంభమవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ విభాగం నూతన అధిపతిగా ఉత్తర్వులు అందుకున్న ఆర్. మేఘనా రావు

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ విభాగం నూతన అధిపతిగా విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఆర్. మేఘనా రావును వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులతో నియమించారు. డాక్టర్ మేఘనా రావు ప్రస్తుత విభాగ అధిపతి డాక్టర్ బి. దీపా జ్యోతి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. డాక్టర్ మేఘనా రావు 2013లో కాకతీయ విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యులుగా ప్రవేశించారు, ఇప్పటివరకు ఆరుగురు పరిశోధకులు వారి ఫి హెచ్ డి పట్టాలు పొందారు, 31కి పైగా జాతీయ, అంతర్జాతీయ పత్రాలు వివిధ జర్నల్స్‌లో ప్రచురించబడ్డాయి. 14 అంతర్జాతీయ మరియు 12 జాతీయ సదస్సులలో ఆమె పత్రాలు సమర్పించారు. 2 పుస్తకాలకు ఎడిటర్‌గా కూడా పనిచేశారు., డాక్టర్ మేఘనా రావు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్, ఆంటీ సెక్సువల్ సెల్ డైరెక్టర్, ఇంగ్లీష్ విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలిగా పనిచేసారు, ప్రస్తుతం ఆమె సెల్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. విశ్వవిద్యాలయం బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ఆర్. మేఘనా రావును ఈ నియామకానికి ఘన అభినందనలు తెలిపారు.




# 28వ సారి ఏ నెగిటివ్ రక్తదానం చేసిన బోలుగోడ్డు అమృత్ వర్మ

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్



తూర్పుకోట గ్రామం ఖిల్లా వరంగల్, వరంగల్ జిల్లాకు చెందిన బోలుగోడ్డు నిర్మలా - ప్రకాష్ దంపతుల కుమారుడు బోలుగోడ్డు అమృత్ వర్మ. ఆజార హాస్పిటల్ హనుమకొండ లో చికిత్స పొందుతున్న ఆశ అనే పేషెంట్ కు అత్యవసరంగా అత్యంత అరుదుగా దొరికే ఏ నెగిటివ్ రక్తం అవసరం అనగానే వెంటనే స్పందించిన బోలుగోడ్డు అమృత్ వర్మ. మదర్ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ వరంగల్ లో స్వచ్ఛందంగా 28వ సారి ఏ నెగిటివ్ రక్తదానం చేయడం జరిగింది. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన బోలుగోడ్డు అమృత్ వర్మ ను బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ టీం సభ్యులు, బోలుగోడ్డు సతీష్, బోలుగోడ్డు శ్రీనివాస్, బుద్దె జ్ఞానేశ్వర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# స్థానిక సంస్థలో యువతకు పార్టీ అవకాశం కల్పిస్తుంది

**రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆత్మకూర్**



వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

రాబోయే స్థానిక సర్పంచి ఎంపీటీసీ, జడ్పిటిసి కార్పొరేషన్ ఎన్నికల్లో కష్టపడ్డ యువజన కాంగ్రెస్ నాయకులకు స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలో జరిగినటువంటి జిల్లా ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ సూచనల మేరకు పరకాల నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గం నుండి 200 మంది తరలివెళ్లి రాష్ట్ర అధ్యక్షుడిని గజమాలతో సత్కరించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా కష్టపడాలని అన్నారు. రాబోయే భవిష్యత్తు యోజన కాంగ్రెస్ నాయకులదే అని యువజన కాంగ్రెస్లో కష్టపడిన వారికి పార్టీ కచ్చితంగా మంచి అవకాశం కల్పిస్తుందని భరోసనిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలసిన వరంగల్ ఏఎస్పీ




వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

వరంగల్ డివిజన్ నూతన ఏ. ఎస్పీగా భాధ్యతలు చేపట్టిన శుభం ప్రకాష్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకముగా కలుసుకొని మొక్కను అందజేశారు. నిరుపేద ప్రజలకు సత్వరమే న్యాయం అందించే రీతిలో క్రింది స్థాయి అధికారులపై పర్యవేక్షణ వుండాలని సీపీ నూతన ఏ.ఎస్పీకి సూచించారు.

# ఎయిమ్స్ ఎంట్రీ ర్యాంప్ ఎగ్జిట్‌గా మార్పు

గుంటూరు : ప్రజల వైద్య అవసరాల రీత్యా మంగళగిరి ఎయిమ్స్‌కి చేరుకోవడానికి మంగళగిరి ఎన్‌హెచ్-16 వద్ద ఉన్న ఎంట్రీ ర్యాంప్‌ను ఎగ్జిట్ ర్యాంప్‌గా మార్చేందుకు కేంద్ర రహదారుల శాఖ ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. మూడు కీలక ప్రదేశాల్లో మొత్తం 13 డైరెక్షనల్ బోర్డులను ఏర్పాటు చేయడానికి కూడా కేంద్రం అనుమతిచ్చిందని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. రోగులు, సందర్శకుల ట్రాఫిక్ నియంత్రణకు ఇది ఎంతో తోడ్పడ నున్నట్లు పేర్కొన్నారు. దీని ఫలితంగా ఎయిమ్స్‌కు చేరుకోవాల్సిన దూరం. 4.66 కి.మీ నుంచి 1.26కి.మీకు తగ్గుతుందన్నారు. అత్యవసర వైద్యం, రోగుల రవాణా, వైద్య సిబ్బంది రాకపోకలకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. ఎన్‌హెచ్-16పై ఈ అభివృద్ధి చర్యలతో ప్రజలకు ప్రాధాన్యతనిచ్చే కేంద్ర ప్రభుత్వ నిబద్ధత మరోసారి స్పష్టమైందన్న పెమ్మసాని.. వేగవంతమైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఇది ఒక గొప్ప ముందడుగని అన్నారు. అనుమతులు మంజూరు చేసిన కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు.

# కె.యు.పి.ఎం.ఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో పి.డి.స్.యూ 72 గంటల బంద్ పోస్టర్ ఆవిష్కరణ

**పెండింగ్‌లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి పి.డి.ఎస్.యు డిమాండ్**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

రాంనగర్ గీతాంజలి డిగ్రీ కాలేజీలో కాకతీయ యూనివర్సిటీ ప్రైవేట్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని 72 గంటల బంద్ పిలుపును విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు ఎంబర్స్మెంట్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని అంతేగాక డిగ్రీ పీజీ చదువుకున్న విద్యార్థులు పై తరగతికి వెళ్లాలంటే ఇటు ప్రభుత్వ యజమాన్యం అటు ప్రైవేటు యజమాన్యం విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు మొత్తం కట్టించుకుని ఇస్తున్నారని ఇందువల్ల ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని రాను రాను ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తున్నాయని అందులోని భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను ప్రభుత్వ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా పాలన కొనసాగిస్తుందని పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని లక్ష్యంతో పాలకవర్గాలు ఈరోజు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కె.యు.పి.ఎం.ఏ అసోసియేషన్ సెక్రటరీ వేణుమాధవ్ గీతాంజలి డిగ్రీ కాలేజ్. సభ్యులు గోలి వెంకట్ కనిష్క మహిళ డిగ్రీ కాలేజ్, హైక కృష్ణమోహన్ కాకతీయ మహిళా డిగ్రీ కాలేజ్, రాజేందర్ రెడ్డి సిటీ మహిళా డిగ్రీ కాలేజ్, రవీందర్ జాగృతి మహిళా డిగ్రీ కాలేజ్ తిరుపతి రెడ్డి కేశవ మహిళా డిగ్రీ కాలేజ్ శ్రీనివాస్ మాతృశ్రీ డిగ్రీ కాలేజ్ తదితర కాలేజీల యజమాన్యులు పి.డి.స్.యూ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమిద్దాం

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి**
**ఏఐవైఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ**



వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

భారత దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను మెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపుణిస్తున్నట్లు ఏఐవైఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ , తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను వరంగల్ లోని ఎల్బీనగర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలని వారు అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోడీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మోడీ ట్రంప్ మాటలను సైతం ఖండించలేదని వారు అన్నారు. భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి, ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. "మోదీ అమెరికా సందర్శించినప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు. 'హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్' వంటి ప్రజా దుర్వినియోగ కార్యక్రమాలు చేపడుతున్నారే తప్ప, భారత దేశంలో యువతకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని వారు ధ్వజమెత్తారు. ట్రంప్ ను ప్రపంచ అధ్యక్షుడుగా చేసేందుకే మోడీ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ, ట్రంప్ వల్ల ఆయా దేశాలకు ఒరిగిందేమి లేదని వారు ఉద్ఘటించారు.అందుకే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చామని, రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున యువజన సంఘ శ్రేణులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ విడుదల కార్యక్రమంలో ఏఐవైఎఫ్ .వరంగల్ జిల్లా కార్యదర్శి మస్కా సుధీర్, వేణు గోపాల్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణతో మహిళలు ఆర్థిక పురోగతిని సాధించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలిపిన కలెక్టర్**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

స్వయం సహాయక సంఘానికి చెందిన మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ విజయవంతంగా ఏడాది ని పూర్తి చేసుకోవడం అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటై విజయవంతంగా సాగుతుండగా జిల్లా కలెక్టర్ సందర్శించారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రుల సమక్షంలో గతేడాది జూన్ 29వ తేదీన ప్రారంభించారు. ప్రారంభోత్సవం నుండి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఇతర అధికారులతో కలిసి క్యాంటీన్ ను సందర్శించి అక్కడ ఉన్న వసతులను పరిశీలించారు. నిర్వాహకులు



నికితాంజలి బృందంతో కలెక్టర్ సంభాషించారు. క్యాంటీన్ నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా మహిళలు మరింత ఆర్థిక పురోగతిని సాధించాలన్నారు. ఇదేవిధంగా మహిళలు విజయవంతంగా క్యాంటీన్ ను నిర్వహిస్తూ సమాజంలోని మరేంతో మంది మహిళలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించిందని, తద్వారా మహిళలు పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి, తదితరులతోపాటు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణంపై కేంద్రంపై ఒత్తిడి తెద్దాం



**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్లోని నివాసంలో సోమవారం రోజున ఆయన ఎంపీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు.. నిర్మాణ పనుల్లో వేగం పెరిగేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేచ్చేలా పార్టీ పరంగా పోరాడాలని సూచించారు. ఉమ్మడి ఓరుగల్లు ప్రజల 40 ఏళ్ల కలను సహకారం చేసేందుకు కృషి చేద్దామని అన్నారు. స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేద్దామని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు దక్కాల్సిన విభజన చట్ట హామీల సాధనకై కలిసి ఉద్యమిద్దామని కోరారు. కేంద్రీయ విద్యాసంస్థలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలకొల్పేలా బీజే పీ ప్రభుత్వంపై పోరాడుదాం అని సూచించారు. మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం విషయమై కేంద్రం వేగంగా చర్యలు చేపట్టేలా ఒత్తిడి తెద్దామని.. ఇందుకోసం అవసరమైన కార్యాచరణకు సైతం సిద్ధమవుదామని చర్చించుకున్నారు. ఈ సందర్భంగా కాజీపేట మండలం కడిపికొండ గ్రామ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎంపీ లాండ్స్ నిధులు కేటాయించాలని కోరారు.

# బాధితుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే



భూపాలపల్లి, జై భీమ్ న్యూస్

భూపాలపల్లి జిల్లాలో అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీస్ అన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 26 మంది పిర్యాదుదారులతో ఎస్పీ కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నడవడానికి ఇబ్బంది పడుతున్న ఫిజికల్లి ఛాలెంజ్ పర్సన్ దగ్గరకు స్వయంగా వెళ్ళి ఆయన సమస్య తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజాదివాస్ లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు, పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన కేయూ వీసీ ప్రతాప్ రెడ్డి

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్



కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, నేడు తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్లు, పరిశ్రమలు, వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రాష్ట్రీయ ఉన్నత విద్యా అభియాన్ (రూసా) నిధులతో ప్రారంభించిన కే - హబ్ పనితీరును వివరించారు. కే - హబ్ ద్వారా యువతలో నూతన ఆవిష్కరణలు, ఇంక్యూబేషన్, 'అంకుర' స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యం ఉందని వైస్ చాన్సలర్ తెలిపారు. ఇంక్యూబేషన్ మరియు స్టార్టప్ లను అభివృద్ధి చేయడం కోసం హైదరాబాద్‌లోని టీ - హబ్ తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం విషయమై చర్చలు జరిపినట్టు చెప్పారు. అంతేకాక, విశ్వవిద్యాలయ జియాలజీ విభాగంకు పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య భాగస్వామ్యాన్ని ఏర్పాటుచేయాలన్న అంశంపై మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. రెండవ శ్రేణి నగరాలైన వరంగల్‌లో, ప్రత్యేకించి లైఫ్ సైన్సెస్ రంగంలో నూతన ఆవిష్కరణల కోసం కాకతీయ విశ్వవిద్యాలయం కేంద్రంగా నిలవాలని మంత్రి ఆకాంక్షించినట్టు ఆచార్య ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి విశ్వవిద్యాలయ రుసా నోడల్ ఆఫీసర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి కూడా హాజరయ్యారు.

# రోస్టర్ పాయింట్‌లోని లోపాలు వల్ల మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం: మందాల భాస్కర్

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్:**

ఎస్సీ వర్గీకరణలో రోస్టర్ పాయింట్ లోని లోపాలు వల్ల మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ మందాల భాస్కర్ మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తూ మాల స్టూడెంట్ జెఏసి అధ్యక్షుడు మాదాసు రాహుల్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మందాల భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణలో మాలలకు 22వ రోస్టర్ పాయింట్ కేటాయించడం వల్ల అన్ని రంగాల్లో మాలలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మొన్నటికి మొన్న శాతవాహన యూనివర్సిటీలో కాంట్రాక్ట్ పద్ధతిని తీసుకున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ నోటిఫికేషన్ లో 36 ఉద్యోగులకు గాను గ్రూప్ త్రీ కి సంబంధించిన ఒక పోస్ట్ కూడా మాలలకు లేకపోవడం దారుణం అన్నారు. అలాగే డెంటల్ అసిస్టెంట్ సర్జన్ (టీవీవిపి) 42 పోస్టులకు ఒకే పోస్టు, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ (ఐఎంఎస్) 6 పోస్టులకు ఒక పోస్ట్ కూడా కేటాయించకపోవడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. షమీమ్ అక్తర్ రిపోర్టు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 46వేల మంది మాదిగ సామాజిక వర్గ ఉద్యోగులు, 36వేల మంది మాల సామాజిక ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. అందులో 15000 మంది ఆంధ్రకి సంబంధించిన మాల సామాజిక వర్గ ఉద్యోగులు ఉన్నారని అంటే మాదిగల కన్నా తక్కువ ఉద్యోగాలు ఉన్న మాలలకు రోస్టర్ పాయింట్లు తీవ్ర అన్యాయాన్ని చేస్తూ 22వ రోస్టర్ పాయింట్ కేటాయించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. శాతవాహన యూనివర్సిటీలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు, డెంటల్ కి సంబంధించిన ఉద్యోగ నోటిఫికేషన్లలో రోస్టర్ పాయింట్ విధానంలో మార్పులు చేసి మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో జరిగే విద్య ఉద్యోగ నోటిఫికేషన్ లలో రోస్టర్ విధానంలో మార్పులు చేయకుంటే మాలలు తీవ్రంగా నష్టపోతారని తక్షణమే తగు మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మాలలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీని బొందపెట్టడానికి కార్యాచరణ తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఓయూ అంసా అధ్యక్షులు నామ సైదులు, కొప్పుల అర్జున్, మద్దెల రాజు, సెల్వాది అణేష్ వర్మ, బల్లెం ఉదయ్, కరణ్, కోర్బా నరేష్, బత్తుల రమేష్, ఉండేద్దుల లింగమూర్తి, హనుమంతు, సతీష్, దాసరి రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

## డీన్‌గా ఉత్తర్వులు అందుకుంటున్న ఆచార్య బి. సురేష్ లాల్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాకతీయ విశ్వవిద్యాలయ సోషల్ సైన్సు విభాగల డీన్ గా ఎకనామిక్స్ విభాగ ఆచార్యులు ఆచార్య బి. సురేష్ లాల్ ను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వుల జారి చేసారు, ఆచార్య బి. సురేష్ లాల్ తమ ఉత్తర్వులు అందుకున్నారు, ప్రస్తుత డీన్ ఆచార్య టి. మనోహర్ పదవి కాలం పూర్తీ కావటం తో ఈ ఖాళి ఏర్పడింది, ఆచార్య బి. సురేష్ లాల్ ఆర్ట్స్ విభాగాల ఇంచార్జ్ డీన్ గా కుడా వ్యవహరిస్తారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య సురేష్ లాల్ ను అబినందించారు.

## సరైన పత్రాలతో సీజ్ చేసిన వాహనాన్ని తీసుకెళ్లండి

**జయశంకర్ భూపాలపల్లి జిల్ల ఎస్పీ కిరణ్ ఖరే**

**భూపాలపల్లి, జై భీమ్ న్యూస్**



భూపాలపల్లి జిల్లాలోని వివిధ కేసుల్లో పోలీసు స్టేషన్లలో సీజింగ్ లో ఉన్న 182 వాహనాలను, వెహికల్ కు సంబంధించి సరైన పత్రాలు, ఆధార్ కార్డు చూపించి వాహన యజమానులు తీసుకెళ్లాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లో అందజేసి వాహనాలను తీసుకెళ్లాలని, వాహనాల జాబితా జిల్లా పోలీస్ వెబ్సైట్, ట్విట్టర్, లేదా ఎక్స్, ఫేస్ బుక్. లో పోస్ట్ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. 6 నెలల లోపు తీసుకెళ్లకుంటే వేలం నిర్వహించనున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు.

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 176 అర్జీలు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజావాణిలో వచ్చిన వినతులను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజలు అందించిన వినతులను వెంటనే సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారానికి చర్యలు చేపట్టడంపై కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 176 వినతులను అందజేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులను త్వరగా పరిష్కరించాలన్నారు. వచ్చిన పలు వినతులపై తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లాలోని పలువురు తహసిల్దార్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, ఆర్డీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిషత్ జిల్లా ప్రభుత్వం ఎప్పుడు ఉంటుంది

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**



ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సీపీఐ నాయకులు, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డితో పాటు పలువురు నేతలు ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్ వాడీ, ఆర్టీసీతో పాటు పలు ప్రజా సమస్యలపై వారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో చర్చించారు. అలాగే, పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను వివరించారు.

## విరోధిని - వహ్నివాసిని రూపాలలో భక్తులకు దర్శనం ఇచ్చిన భద్రకాళి అమ్మవారు

**ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆలయ ఈఓ శేషు భారతి**



**వరంగల్ జై భీమ్ న్యూస్**



వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం. 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్చాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి విరోధినిగాను షోడశీ క్రమాన్ని అనుసరించి వహ్నివాసిని గాను అంకరించి పూజారాధనలు నిర్వహించారు. విరోధిని నిత్య అమ్మవారు భక్తులకు శత్రు విజయము కలిగించును. వహ్నివాసిని కర్మఫలప్రాప్తి కలిగించుటయేగాక ఐశ్వర్యాభివృద్ధి కల్గించునని ఆలయ ప్రధానార్ధకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మంచినీటి వసతి, ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, నార్ల సుగుణ, ఈఓ శేషుభారతి పర్యవేక్షించారు. శ్రీమాతా, లలితాంబికా సేవా సమితి వారి ఆధ్వర్యవములో వరంగల్ మహానగరంలోని కాజీపేట, హనుమకొండ, వరంగల్లోని పలు ప్రాంతాలకు చెందిన నారీమణులు ఆషాడ శు. పంచమిని పురస్కరించుకొని వందలాదిగా ఆలయానికి విచ్చేసి అమ్మవారికి సారె సమర్పించారు. సోమవారం పంచమి తిథి కావడంతో పంచమీ పంచభూతేషి పంచతన్మాత్రసాయికా అని లలితా సహస్రనామ ప్రమాణం, పంచభూతములకు ఈ జగన్మాతయే అధినాయకి, సోమవారం అమ్మవారికి సారె సమర్పించడవం వల్ల పంచభూతములకు ప్రీతి కలిగి ప్రకృతి సమతౌల్యం కలిగి ఉండి ప్రాణి కోటి సుఖసంతోషాలతో వర్ధిల్లుతుందని ముత్తయిదువులు అమ్మవారికి సారె సమర్పిస్తారని ఆలయ ప్రధానార్చకులు శ్రీభద్రకాళి శేషు తెలిపారు. సోమవారం ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులలో మట్వాడ సిఐ తుమ్మ గోపి తదితరులున్నారు.

## బిసిలంటేనే కాంగ్రెస్ పార్టీ

**సిఎం రెడ్డి అయితే..అధ్యక్షుడు బిసి**

**బిజెపి బిసిలను వంచించిందన్న పొన్నం**

**హైదరాబాద్,జూన్ 30(జై భీమ్ న్యూస్):**

బీజేపీ పార్టీ బీసీల వ్యతిరేకని మరోసారి నిరూపించుకుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముగ్గురు బీసీ ఎంపీలు ఉన్నా.. అలాగే అనేకమంది బీసీ సీనియర్ నేతలు ఉన్నా సరే.., అలాగే బీజేపీ అధ్యక్షుడు కావడానికి అన్ని అర్హతలు ఉన్నవారికి అధ్యక్ష పదవి ఇవ్వలేదని మండిపడ్డారు. గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడుని కూడా బీసీలకు ఇవ్వలేదని ఆగ్రహించారు. తాజాగా మంత్రి బీసీల విషయమై స్పందిస్తూ.. బీసీల గురించి చర్చను లేవనెత్తారు. అంతే కాకుండా ఆయన బీజేపీ ఓ ఫ్యూడల్ పార్టీ అన్నారు. బీజేపీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరగలేదు. బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వెయ్యనివ్వకుండా అడ్డుకొని నిరంకుశత్వంగా వ్యవహరించారని అన్నారు. బీజేపీలో బీసీలకు అన్యాయం జరుగుతుందని మీ పార్టీ నాయకులే వాపోతున్నారు.. దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెప్తుందని ప్రశ్నించారు. ఇకపోతే, సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. బీసీల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ.. ముఖ్యమంత్రి రెడ్డి ఉంటే, టీపీసీసీ అధ్యక్షుడిని బీసీని చేసుకున్నా మన్నారు. మేము ఒకవైపు కులగణన చేసుకొని బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ శాసన సభలో చట్టం చేసుకొని సామాజిక న్యాయం కోసం ముందుకుపోతుంటే.. బీజేపీ మరోసారి బీసీల గొంతు కోసిందని ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ బీసీల కోసం నినాదాన్ని ఎత్తుకున్నారన్నారు. తెలంగాణలో దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు న్యాయం జరిగేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అంటూ తెలియచేశారు. గతంలో బీజేపీ అధ్యక్షుడు బీసీ నేత బండి సంజయ్ ఉంటే ఎన్నికల సమయంలో ఆయనను తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేసారని గుర్తు చేశారు.

## క్రమశిక్షణకు పెట్టింది పేరుగా కృష్ణమూర్తి సేవలు మరువలేం

**ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ జి దుర్గాభవాని**




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖలో ఎస్ఐగా విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందిన బి.కృష్ణమూర్తిని స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. దుర్గా భవాని శాలువా, పూల మాలలో సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కృష్ణమూర్తి నాలుగు దశాబ్దాల పాటు నిజాయితిగా, క్రమశిక్షణలో, సమయపాలని పాటిస్తూ విధులు నిర్వహించారని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్ఐ వెంకన్న చందులతో పాటు హెడ్ కానిస్టేబుల్స్ , కానిస్టేబుళ్లు స్టేషన్ సిబ్బంది పాల్లగన్నారు.

## రియాక్టర్ బ్లాస్ట్‌లో 12కి చేరిన మృతులు

**26 మందికి గాయాలు..!!**
**వంద మీటర్ల దూరంలో ఎగిరి పడ్డ కార్మికులు...**
**కుప్పకూలిన అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్..**
**కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్..**
**సిగాచీ కెమికల్ పరిశ్రమలో ఘటన...**
**సీఎం రేవంత్, కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి**
**ఘటనా స్థలికి మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ**

**హైద్రాబాద్(పటాన్ చెరు) జై భీమ్ న్యూస్**

పాశమైలారంలోని సిగాచీ కెమికల్ పరిశ్రమలో రియాక్టర్ పేలి 8 మంది దుర్మరణం పాలయ్యారు. 26 మంది తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉదయం 9.00- 9.30 గంటల మధ్య ఈ ఘటన చోటు చేసుకుంది. స్పాట్ లో ఆరుగురు మృతి చెందారు. ఇద్దరు చికిత్స పొందుతూ కన్ను మూశారు. పేలుళ్ల ధాటికి అడ్మినిస్ట్రేషన్ భవనం కుప్ప కూలింది. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. 8 ఫైర్ ఇంజిన్లు వచ్చి మంటలు ఆర్పేస్తున్నాయి. రసాయనాలు కాలిపోతుండటంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐజీ సత్యనారాయణ ఘటనా స్థలానికి చేరుకొని రెస్క్యూను పర్యవేక్షిస్తున్నారు. గాయపడ్డ 26 మందిలో కొందరు సీరియస్ గా ఉన్నారని చెప్పారు. మొత్తం షిఫ్ట్ లో 150 మంది కార్మికులు ఉన్నట్టు చెబుతున్నారని వివరించారు. . రెండో బ్లాక్ ను ఓపెన్ చేస్తున్నామని, అందులో ఎవరైనా ఉన్నారా..? అనేది చూడాలని ఐజీ తెలిపారు. సంఘటన స్థలానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేరుకున్నారు. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు.

**మృతుల సంఖ్య పెరిగే అవకాశం..**

సిగాచీ కెమికల్ ఫ్యాక్టరీ రియాక్టర్ పేలిన ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఐజీ సత్యనారాయణ కథనం ప్రకారం ఇప్పటి వరకు ఆరుగురు చనిపోయారు. మరో 26 మందిగాయపడ్డారు. వారిలో చాలా మంది పరిస్థితి ఆందోళన కరంగా ఉందని తెలుస్తోంది. మొత్తం షిఫ్ట్ లో 150 కార్మికులు పనిచేస్తున్నారని చెబుతున్నారు. వారిలో 32 మందికి సంబంధించిన వివరాలు మాత్రమే బయటికి వచ్చాయి. మిగతా 118 మంది తప్పించుకున్నారా..? లేక రెండో బ్లాక్ లో ఉన్నారా.? అనేది తెలియాల్సి ఉంది. అడ్మిన్ బ్లా క్ పూర్తిగా కుప్పకూలడం, రసాయన పదార్థాలు దగ్ధమవుతుండటంతో ఘాటైన వాసనలు, దట్టమైన పొగలతో ఆ ప్రాంతంలో ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. స్థానికులు కూడా ఇబ్బంది పడుతున్నారు.

# సీఎం "సారు" మాకు "సాయం" చేయండి

**విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డిని వేడుకుంటున్న పీహెచ్డీ అభ్యర్థులు**

**ప్రభుత్వం కరుణించిన అధికారులు వేధిస్తున్నారు**

**విజిలెన్స్ కేసు ఉందని తప్పుడు ప్రచారం చేస్తున్న కేయూ అధికారులు**

**ఉన్నత విద్యా మండలి సిఫారసును తిరస్కరించడం అవమానకరం**

**ఆధారాలతో గవర్నర్ ను కలవనున్న అభ్యర్థులు**

**వరంగల్ పోలీస్ కమిషనర్ వద్దకు చేరనున్న విద్యార్థుల సమస్య**

**గతంలో భయంకరమైన అక్రమాలకు పాల్పడినారు**

**అబద్ధాలకు మరిగిన అధికారులు విద్యాశాఖ మంత్రి పరువు తీస్తున్నారు**

**పిహెచ్డి నోటిఫికేషన్ లో మిగిలిపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని కెయూ విసి ఛాంబర్‌లో ధర్నా**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కేయూ అధికారుల వేధింపులు దినదినానికి ఎక్కువైపోతున్నాయని విద్యార్థులు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. అధికారులు తప్పిదాలకు పాల్పడుతూ విద్యార్థులకు తీవ్రమైన అన్యాయాలు చేస్తుండడంతో పాటు విద్యార్థులు తలపెడుతున్న నిరసనలకు ధర్నాలకు ప్రతి విషయాలలో పోలీస్ అధికారులను పిలిపిస్తూ వేధింపులకు గురి చేస్తున్న మే కాకుండా అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని తీవ్రంగా మనోవేదన చెపుతున్నారు. అధికారులు తలపెడుతున్న మోసాలు పోలీస్ అధికారులకు తెలిసినప్పటికిని శాంతి భద్రతల రక్షణలో భాగంగా ప్రతి గొడవలను సర్దుమనిగిస్తూ అధికారులు తలపెడుతున్న తప్పిదాలను చూసి చూడనట్టు వదిలేస్తూ విద్యార్థులను అదుపులోకి తీసుకుంటూ శాంతి భద్రతలను రక్షిస్తున్నారు. అధికారులు తప్పిదాలకు పాల్పడుతూ అన్ని వ్యవస్థలను బదునాంపాలు చేస్తున్నారు. స్వయంగా వీసి రిజిస్టార్ స్థాయి లాంటి అధికారులు విద్యార్థులకు న్యాయం చేస్తామని పోలీస్ అధికారుల సమక్షంలో పలుమార్లు హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయం కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ లేఖలకు సిఫారసు చేసిన అభ్యర్థులకు పీహెచ్డీ సీట్లు కేటాయించకుండా కాలయాపన చేస్తుండడంతో పాటు వాళ్లను మానసికంగా వేధిస్తూ పలు రకాల ఇబ్బందులకు గురిచేస్తుండడాన్ని నిరసిస్తూ ఫీహెచ్డి ఆశవాక అభ్యర్థులు ధర్నాకు దిగారు. వివరాలను పరిశీలించగా 2021-2022 పిహెచ్డి నోటిఫికేషన్ లో అన్యాయం జరిగిన విద్యార్థులకు న్యాయం చేస్తామని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పిసిసి అధ్యక్షుడి హెూదాలో కేయూ పరిశోధక ఆశావాహక విద్యార్థులు దీక్ష చేసినప్పుడు శిబిరానికి విచ్చేసి హామీ ఇచ్చారని దానిని అమలు చేయాలని వైస్ ఛాన్సలర్ ను అడిగితే నిర్లక్ష్యం చేస్తున్నారని గతంలో ఉన్నత విద్యామండలి నుండి సిఫార్సు చేస్తే ఇస్తామని నమ్మబలికి ఇప్పుడు వారు సిఫార్సు చేసిన పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నాడని మాకు అడ్మిషన్ల లో తీవ్ర అన్యాయం జరిగిందని మాకు న్యాయం చేయాలని అభ్యర్థులు సోమవారం విసి ఛాంబర్ లో సాయింత్రం ఆందోళన చేపట్టారు. చాలా సేపు వీసీతో తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి విద్యార్థులను అరెస్ట్ చేసి కెయూ పోలీస్ స్టేషన్ కు తరలించి 151 యాక్ట్ కింద కేస్ నమోదు చేసి సొంత పూచీకత్తు కింద విడుదల చేశారు. ఆందోళన చేసిన వారిలో మంద నరేష్ బొట్ల మనోహర్ మోతె రాజు సోరుపక అనిల్ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# విధేయతకే బిజెపి పెద్దపీట

**తెలుగు రాష్ట్రాల్లో అధ్యక్షుల ఎన్నికలో ఇదే సూత్రం**

**తండ్రి తరవాత పార్టీ బాధ్యతలు చేపట్టబోతున్న మాధవ్**

**అమరావతి,జూన్ 30(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ బీజేపీకి కొత్త అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో, పార్టీ విధేయులకు బీజేపీ పెద్దపీట వేస్తోందని మరోసారి రుజువైంది.. దశాబ్దాలు తరబడి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు కట్టబెట్టుతోంది. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాల అధ్యక్షులను ఎంపిక చేసింది. రాష్ట్ర నేతలు ఒకటి తలిస్తే.. హైకమాండ్ మరొకటి చేస్తోంది. ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తెలంగాణ అధ్యక్షుల ఎంపికలో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. సీనియర్లు, ఆశావహులకు షాకిస్తూ.. కొత్త అధ్యక్షులను ఎంపిక చేసింది. ఇక్కడ మాధవ్, తెలంగాణలో రాంచంద్రరావులు ఇద్దరూ ఆదినుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. వివిధ హోదాల్లో పార్టీకి సేవలు అందించారు. మాజీ ఎమ్మెల్సీ మాధవ్ తండ్రి చలపతిరావు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా పని చేశారు. ఇప్పుడు మాధవ్ అధ్యక్ష బాధ్యతలు చేపడితే.. తండ్రీ కొడుకులిద్దరూ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసినట్లవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇదో రికార్డు. మాధవ్ తండ్రి చలపతిరావు.. కాషాయ పార్టీకి తొలితరం నాయకుల్లో ఒకరు. ఆయన ఎమ్మెల్సీగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలి బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం ఉన్న బీజేపీ సీనియర్ నేతలకు చలపతిరావు గురువులాంటి వారు. పీవీఎన్ మాధవ్ పూర్తి పేరు పోకల వంశీ నాగేంద్ర మాధవ్. 1973 ఆగష్టు 10వ తేదీన.. విశాఖ జిల్లా మద్దిలపాలెంలో జన్మించారు. మాధవ్ ఉన్నత విద్యావంతుడు. కాస్ట్ అకౌంటెంట్ కోర్సు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయలో చదివారు. ఆయన రాజకీయ ప్రయాణం అఖిల భారత్ విద్యార్థి పరిషత్‌తో ప్రారంభమైంది. చిన్నప్పటి నుంచి రాష్ట్ర స్వయం సేవక్ సంఘ్‌లో చురుకుగా వ్యవహరించారు. విద్యార్థి నాయకుడుగా కెరీర్ ప్రారంభించిన మాధవ్.. యువ మోర్చాలో విద్యార్థి, సామాజిక అంశాలపై పోరాటం సాగించారు. ఆయన కుటుంబానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌తో పాటు బీజేపీతో విడదీయరాని అనుబంధం ఉంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన పీవీఎన్ మాధవ్.. 2009లో తొలిసారి విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2017లో టీడీపీ-బీజేపీ-జనసేన బలపరచడంతో? ఉత్తరాంధ్ర జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో దిగారు. ఆ ఎన్నికల్లో విజయం సాధించడంతో? శాసనమండలిలో తొలిసారి అడుగుపెట్టారు. ద్వితీయ ప్రాధాన్యత ఓటులో మాధవ్ గెలుపు సాధ్యం అయింది. బీజేపీ ఎ÷-లోర్ లీడర్‌గానూ పని చేశారు. ఆరేళ్లపాటు ఎమ్మెల్సీగా పనిచేసిన మాధవ్.. పార్టీకి నమ్మకస్తుడు. మాధవ్ పేరు అధ్యక్ష పీఠం కోసం గతంలో పరిశీలించినప్పటికీ సాధ్యం కాలేదు. ఈ సారి ఉత్తరాంధ్రకు ప్రాధాన్యత, బీసీ ఫ్యాక్టర్ వంటివి కలిసి వచ్చాయి.

# కంటతడి పెట్టించిన బాలుడి వినతి

**అధికారుల తీరుతో ఉపాధి కోల్పోయిన తల్లి**

**కలెక్టర్‌ను ఆశ్రయించి వినతిపత్రం సమర్పణ**

**గుంటూరు,జూన్ 30(జై భీమ్ న్యూస్):**

తల్లి పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోకపోవడంతో అందరం చనిపోదామని అమ్మ అంటోందని అందుకే కలెక్టరేట్‌కు వచ్చానని ఎనిమిదేళ్ల బాలుడు.. చెప్పిన తీరు కంట తడిపెట్టించేలా ఉంది. తన కుటుంబానికి జీవనాధారమైన టిఫిన్ బండిని పెట్టుకునేందుకు అనుమతించాలని గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మికి వినతిపత్రం అందించాడు. తన సమస్యను అధికారులకు విన్నవించుకున్నాడు. గుంటూరు నగరంలోని వెంకట్రావు పేటకు చెందిన అలవాల రాధిక కుమారుడు యశ్వంత్. స్థానిక ప్రభుత్వాసుపత్రి గేటు వద్ద గతంలో టిఫిన్ బండి నడుపుతూ రాధిక కుటుంబం జీవనం సాగించేది. రోడ్డు విస్తరణ పనుల వల్ల ఇటీవల ఆ బండిని తొలగించారు. దీంతో జీవనోపాధి కోల్పోయామని ఆస్పత్రి బయట పరిసరాల్లో ఎక్కడైనా టిఫిన్ బండి పెట్టుకునేందుకు అవకాశం కల్పించాలని రాధిక పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని యశ్వంత్ తెలిపాడు. తమ టిఫిన్ బండిని కాలువలో పడేశారని, జీవనానికి ఇబ్బందిగా ఉందని, బండి పెట్టుకోవడానికి అనుమతివ్వాలని కోరినా ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో అమ్మ చనిపోదామని అంటోందని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు గుండె సంబంధిత సమస్య ఉందని, టిఫిన్ బండి పెట్టుకునేందుకు అనుమతివ్వాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశాడు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వినతి పత్రాన్ని తీసుకొని నగరపాలక సంస్థ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. యశ్వంత్ కుటుంబానికి జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పరాకాష్టకు రాజాసింగ్ క్రమశిక్షణారాహిత్యం

**పోటీకి సరైన రీతిలో పత్రాలు సమర్పించకుండా యాగీ**

**రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్‌కు సమర్పించాలి**

**తెలంగాణ బిజెపి ప్రకటన**

**హైదరాబాద్,జూన్ 30(జై భీమ్ న్యూస్) :**

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ క్రమశిక్షణారాహిత్యం పరాకాష్ఠకు

చేరిందని తెలంగాణ బీజేపీ పార్టీ కీలక ప్రకటన చేసింది. రాజాసింగ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్ కు రాజీనామా లేఖ సమర్పించాలని, పార్టీకంటే ఎక్కువ ఎవరూ కాదని బీజేపీ పార్టీ పేర్కొంది. రాష్ట్ర పార్టీ అధ్యక్ష ఎన్నికలలో రాజాసింగ్ కూడా నామినేషన్ వేస్తానని పార్టీ కార్యాలయానికి వచ్చారని తెలిపింది. ఆ సమయంలో ఈ విషయమై జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ రాజాసింగ్ చర్చించారు. ఇక రాజాసింగ్ కోరిక మేరకు నామినేషన్ పత్రాలు ఇచ్చి నామినేషన్ వేసుకునే అవకాశం ఇచ్చారని తెలిపింది. అలాగే రాష్ట్ర ఎన్నికల అధికార శోభా కరండ్లాజేకి 10 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల మద్దతుతో నామినేషన్ ఫామ్ సమర్పించవలిసి ఉండగా, వారు కేవలం ముగ్గురు సభ్యుల సంతకాలతో ఉన్న ఫామ్ మాత్రమే సమర్పించి నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధన ప్రకారం.. రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికలలో పోటీ చేయడానికి 10 మంది స్టేట్ కౌన్సిల్ సభ్యుల సంతకాలతో మరో ఫామ్ సమర్పించవలిసిందిగా శ్రీమతి శోభా కరండ్లాజే రాజాసింగ్ కోరారు. అయితే, రాజాసింగ్ నామినేషన్ కి మద్దతిచ్చే స్టేట్ కౌన్సిల్ సభ్యులు లేక చేతులెత్తేసి పార్టీ పోటీ చేయనివ్వట్లేదని అబద్దాలతో పార్టీపై అభాండాలు వేస్తున్నట్లు తెలిపింది. పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డికి సమర్పించిన రాజీనామా పత్రాన్ని ఆయన జాతీయ అధ్యక్షుడికి పంపించడం జరుగుతుందని తెలిపింది. గతంలో కూడా ఇలాంటి క్రమశిక్షణా రాహిత్య వ్యవహారాలతో సస్పెండ్ అయితే మళ్లీ పార్టీలోకి తీసుకున్నామని.. ప్రధానమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు వారి నియోజకవర్గానికి వచ్చినా సరే వారి కార్యక్రమాలకు హాజరుకాకుండా పార్టీ కంటే తానే సుప్రీం అన్నట్లుగా రాజాసింగ్ వ్యవహారం ఉందని పార్టీ తెలిపింది. మా పార్టీకి వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యం. పార్టీ క్రమశిక్షణను అనేకసార్లు రాజాసింగ్ ఉల్లంఘించినట్లు తెలిపింది. చివరకు ఈరోజు వారే రాజీనామా చేసారని పార్టీ ప్రకటించింది.

# కెసిఆర్ డైరెక్షన్‌లో బిజెపి అధ్యక్షుడి ఎన్నిక

**స్థానిక ఎన్నికల్లో టానిక్ ఎక్కించే యత్నం**

**ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,జూన్ 30(జై భీమ్ న్యూస్):**

బీజేపీ అధ్యక్షుడి ఎంపికపై బీఆర్ఎస్, బీజేపీ మైత్రి మరోసారి బయట పడిందంటూ ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త వివాదానికి తెరలేపుతూ ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకే బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక జరిగిందని ఆయన మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీకి 'అవయవ దానం' చేసిందని వ్యాఖ్యానించారు. తాజాగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు లాంటి బలహీన వ్యక్తిని నియమించడం కూడా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సాయం చేసే వ్యూహం భాగమని తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం కేసీఆర్ డైరెక్షన్‌లో జరిగిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీ వర్గాలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నాయని బిర్ల ఐలయ్య విమర్శించారు. గతంలో ఎన్నికల ముందు బండి సంజయ్ ను బీజేపీ అధ్యక్ష పదవి నుండి తప్పించడమూ, ఇప్పుడు మళ్లీ బీసీలకు కాకుండా అగ్రవర్ణాల నేతకు పదవి కట్టబెట్టడమూ దానికి ఉదాహరణలని అన్నారు. కేటీఆర్, హరీష్ రావు లు ఢిల్లీలో అర్ధరాత్రి బీజేపీ నేతలతో సమావేశాలు జరిపి అగ్రవర్ణాల నేతను అధ్యక్షుడిగా నియమించేలా లాబీ చేసినట్లు బిర్ల ఐలయ్య ఆరోపించారు. ఈ చర్యలన్నీ బీజేపీ?బీఆర్ఎస్ మధ్య ఒప్పందాన్ని బలపరుస్తున్నాయని పేర్కొన్నారు. ఇక రాష్ట్ర బీజేపీ పార్టీలోని కీలక వ్యక్తి రాజసింగ్ కూడా బీజేపీకి రాజీనామా చేయడాన్ని బిర్ల ఐలయ్య ప్రస్తావించారు. ఇది బీజేపీ పార్టీ ఆత్మ స్థితిగతులపై ప్రజలకు సంకేతం ఇచ్చే విషయమని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రాణం పోసేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని పేర్కున్నారు.

# పాశమైలారం ఘటనలో 12కుచేరిన మృతుల సంఖ్య

**ప్రమాదంలో సంస్థ వైస్ ప్రసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం**

**ప్రమాదఘటనపై మంత్రుల సమీక్ష**

**సంగారెడ్డి,జూన్ 30(జై భీమ్ న్యూస్):**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో మృతుల సంఖ్య 12కి చేరింది. మరో 30 మందికిపైగా గాయాలయ్యాయి. భవనం, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారిలో కంపెనీ వైఎస్ ప్రసిడెంట్ కూడా ఉన్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాద ధాటికి ఆయన కారు నుజ్జునుజ్జయింది. పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో పలువురికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిలో సంఘటన స్థలిలోనే ఐదుగురు మృతి చెందగా.. మరో 7 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీతావహంగా మారింది. సిగాచి ప్రమాద బాధితుల కోసం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రమాద బాధితుల వివరాల కోసం 08455276155ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని మంత్రి వివేక్ తెలిపారు. అధిక పని గంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమ ఘటన దురదృష్టకరమని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత అన్ని విభాగాల అధికారులు సత్వరమే స్పందించారని, ప్రమాదానికి గల కారణాలను ఇప్పుడే చెప్పలేమన్నారు. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నట్లు చెప్పారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు.

# కారులో ఇద్దరు యువకుల మృతదేహాలు

**మద్యం మత్తులో ఊపిరాడక చనిపోయారని అనుమానం**

**తిరుపతి,జూన్ 30(జై భీమ్ న్యూస్):**

తిరుపతిలో కారులో ఇద్దరు యువకుల మృతదేహాలు కలకలం రేపుతున్నాయి. తిరుచానూరు రంగనాథం వీధిలో ఓ కారులో ఇద్దరు యువకుల డెడ్ బాడీలు లభ్యమయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో కారులోనే నిద్రపోయిన ఇద్దరు యువకులు అందులోనే చనిపోయినట్లు తెలుస్తోంది. కారులో పెట్రోల్ లేకపోవడంతో పాటు ఇంజన్ ఆగిపోయిన కారణంగా ఊపరి ఆడకపోవడంతో ఆ ఇద్దరు చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతులు బుచ్చినాయుడు కండ్రిగ, గోవిందప్ప కండ్రిగ గ్రామనికి చెందిన తిరుణం దిలీప్, పిళ్ళారి వినాయకగా గుర్తించారు. తిరుచానూరులో కార్ స్టార్ట్ చేసి అందులో కూర్చొని మద్యం సేవించారు యువకులు. అతిగా మద్యం తాగడంతో ఇద్దరు యువకులు మత్తులోకి వెళ్లిపోయారు. వీరు మద్యం సేవించే సమయంలో కారును ఆన్‌లోనే ఉంచారు. దీంతో చాలా సేపు కార్‌ను ఆన్‌లోనే ఉంచడంతో అందులోని పెట్రోల్ అయిపోవడంతో కార్ ఇంజన్ ఆగిపోయింది. అయితే మత్తులో ఉండటంతో ఆ ఇద్దరికీ ఇవేమీ కూడా తెలియని పరిస్థితి. కారు డోర్లు లాక్ అయి ఉండటంతో ఊపిరి ఆడక ఇద్దరు యువకులు మృతి చెందినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఇద్దరి మృతిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే వీరి మృతిపై కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై తిరుచానూరు ఎస్సై సాయినాథ్ చౌదరి దర్యాప్తు చేపట్టారు.


# నేటినుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

**తత్కాల్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి**

**న్యూఢిల్లీ,జూన్ 30(జై భీమ్ న్యూస్):**

కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్‌బుకింగ్‌లో నిబంధనల అమలుపై రైల్వేబోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్ బుకింగ్‌లు అమలులోకి వస్తాయని తెలిపింది. జూలై 1నుంచి ఈ మార్పులు అమలు కానున్నాయని ఇప్పటికే ప్రకటించింది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేసిన రైల్వేశాఖ.. జులై 1 నుంచి అమలులోకి తీసుకుని రావాలంటూ అన్ని జోన్‌ల మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేసింది. దీంతో అర్ధరాత్రి 12గంటల నుంచి పెంచిన రైల్వే ఛార్జీలు అమలులోకి రానున్నాయి. సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500కి.మీ వరకు సాధారణ ఛార్జీలే ఉండనున్నాయి. 501 కి.మీ నుంచి 1500 కి.మీ వరకు టికెట్‌పై రూ.5; 201 కి.మీ నుంచి 2500 కి.మీ వరకు టికెట్‌పై రూ.10; 2501 నుంచి 3వేల కి.మీ వరకు టికెట్‌పై రూ.15 చొప్పున పెంచారు. ఆర్డినరీ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ టికెట్లపై కి.మీకు అరపైసా చొప్పున పెంచగా.. మెయిల్/ఎక్స్‌ప్రెస్ (నాన్ ఏసీ) రైళ్లలో టికెట్లపై నాన్ ఏసీ ఫస్ట్, సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్ టికెట్లపై కి.మీకు ఒక పైసా చొప్పున పెంచారు. అలాగే, అన్ని రకాల రైళ్లలో ఏసీ అన్ని తరగతులకు కి.మీకు 2పైసలు చొప్పున పెంచుతున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీల్లో మాత్రం మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసిన టికెట్లకు పెంచిన ఛార్జీలు అమలు కావని తెలిపింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా




# అల్లరి నరేశ్ ఆల్కహాల్ మూవీ

టాలీవుడ్‌లో మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్‌లో అల్లరి నరేష్ కూడా ఒకరు. నటన పరంగా ప్రాణం పెట్టి ప్రేక్షకులకి మంచి వినోదం పంచేందుకు ఎంతో ప్రయత్నిస్తుంటారు. తన నటనతో ఎంత నవ్వించగలడో అంతే రీతిలో ఏడిపించగలడు ఈ అల్లరోడు. ఒకప్పుడు కామెడీ సినిమాలే చేసిన అల్లరి నరేష్ ఇప్పుడు జానర్ మార్చి సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడు అల్లరి నరేష్ తన 63వ సినిమాతో బిజీగా ఉండగా, ఈ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. అల్లరి నరేష్ తన కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను విభిన్న కథలతో విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నాడు. నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన మెహర్ తేజ్ దర్శకత్వంలో ఓ నూతన చిత్రంలో నటిస్తున్నారు. ఇది అల్లరి నరేష్ కెరీర్‌లో 63వ చిత్రంగా రూపుదిద్దుకుంటోంది. ఈ రోజు అల్లరి నరేష్ పుట్టినరోజు సందర్భంగా, సినిమా యూనిట్ టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమాకు 'ఆల్కహాల్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ పోస్టర్‌లో నరేష్ ఆల్కహాలిజం లో మునిగి పోయినట్టుగా కనిపిస్తున్నారు. ఇది ఒక భ్రమ, వాస్తవికత మధ్య నడిచే కథ అని అర్థమవుతోంది. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ మరియు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రుహాని శర్మ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుండగా, గిబ్రాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. వివిధ భావోద్వేగాలతో నిండి ఉండే ఈ సినిమా, అల్లరి నరేష్‌కి మరో హిట్‌గా నిలవనుందని సినీ వర్గాలు ఆశిస్తున్నారు.ఇక ఈ రోజు అల్లరి నరేష్ బర్త్ డే కాగా, ఆయనకి సోషల్ మీడియాలో అభిమానుల నుండే కాక సినీ ప్రముఖుల నుండి కూడా పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.



# సెంటిమెంట్‌తో పాటు ఎమోషన్స్

**తమ్ముడు చిత్రంపై దర్శకుడు శ్రీరామ్ వేణు**

సంక్రాంతికి వస్తున్నాం' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ 'తమ్ముడు'. నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'తమ్ముడు' సినిమా జూలై 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను డైరెక్టర్ శ్రీరామ్ వేణు వివరించారు. 'తమ్ముడు' సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు డిఫరెంట్ లేయర్స్ ఉంటాయి. ట్రైలర్ లో కథ ఎలా ఉండబోతుందో చెప్పాం. సెన్సార్ వాళ్లు కొన్ని కట్స్ చెప్పారు. మేము ఆ కట్స్ వద్దు అనుకున్నాం. ఒప్పుకుంటే యు బై ఎ సర్టిఫికెట్ ఇచ్చేవాళ్లు. సినిమాలోని ఎస్సెన్స్ ను సరిగ్గా ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలనే కట్స్ లేకుండా ఎ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఇది మా అందరి ఉమ్మడి నిర్ణయం. దిల్ రాజు గారు ఒక్కరే ఈ డెసిషన్ తీసుకోలేదు. సినిమాలో అంతగా హింస లేదు. ఈ కథలో హీరోతో పాటు ఐదుగురు లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, దిత్య ముఖ్యమైన పాత్రలు చేశారు. హీరో అంటే ఇంత లెంగ్త్ ఉండాలి అనేది 'తమ్ముడు'లో ఉండదు. హీరోతో పాటు ఐదుగురు వుమెన్ క్యారెక్టర్స్ బలంగా ఉంటాయి. 'తమ్ముడు' కథ విని దిల్ రాజు గారు బడ్జెట్ గురించి ఆలోచించకుండా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. తమ్ముడు' ప్రమోషన్స్ లో అందరూ పాల్గొంటున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ బిజీ వల్ల నేను ఎక్కువగా పార్టిసిపేట్ చేయలేకపోతున్నా. ప్రమోషన్స్ కు డైరెక్టర్స్ లీడ్ తీసుకోవడం అనేది ఇప్పుడు ట్రెండ్ గా మారింది. మేమూ అదే ఫాలో అవుతున్నాం. ఒక గర్వం నిలబడటానికి జరిగిన యుద్ధమే తమ్ముడు మూవీ. బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా కథలో ఉన్నా అనేక లేయర్స్ తో మూవీ సాగుతుందని వివరించారు.



# జూలై 11న మిరపకాయ్ రీ రిలీజ్

మాస్ మహారాజ రవితేజ మళ్లీ తన అభిమానులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీని అందించేందుకు రెడీ అయ్యాడు. రవితేజ నటించిన 'మిరపకాయ్' మూవీ గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించగా, ఈ సినిమాలో రవితేజ యాక్టింగ్‌కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇప్పుడు ఈ సినిమాను రీ-రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. జులై 11న 'మిరపకాయ్' చిత్రాన్ని రీ-రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. హనుమాన్ మీడియా ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు, ఈ సినిమాలో అందాల భామ రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేత్ హీరోయిన్లుగా నటించగా, రమేష్ పుప్పల ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశారు. థమన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. 'మిరపకాయ్' మూవీ రీ-రిలీజ్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్స్‌తో పాటు ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నది మరో క్యారెక్టర్.. రిచా గంగోపాధ్యాయ్ ఫ్రెండ్ పాత్రలో కనిపించిన స్నిగ్ధ. నటనా శైలితో పాటు తన ప్రత్యేకమైన వాయిస్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న స్నిగ్ధ, అప్పట్లో బాగా పాపులర్ అయ్యింది. తాజాగా 'మిరపకాయ్' రీ-రిస్ట్ ప్రకటన వెలువడిన నేపథ్యంలో, స్నిగ్ధ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. 'మాస్ రాజా రవితేజ కుమ్మేసిన బ్లాక్‌బస్టర్ 'మిరపకాయ్' మళ్లీ థియేటర్లలోకి వస్తోంది. తప్పకుండా చూడండి!' అంటూ ఆమె ఓ పోస్ట్ కూడా చేసింది. అయితే ఆమె పూర్తిగా గుర్తుపట్టలేనంతగా మారిపోయింది.



# పూరీ, ఛార్మితో కలసిపోయిన జెబిఎన్

టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో ఓ సినిమా వస్తుంది. డబుల్ ఇస్మార్ట్ వంటి డిజాస్టర్ తర్వాత ఎలాగైనా హిట్ కొట్టాలని పట్టుదలగా ఉన్నాడు పూరి. ఈ నేపథ్యంలో సేతుపతితో సినిమా కోసం కథ చాలా పవర్ఫుల్ గా రెడీ చేశాడని టాక్ ఉంది. పూరి, విజయ్ సేతుపతి కాంబోలో మొదటి సినిమా కావడంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ టబూ, కన్నడ స్టార్ దునియా విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. విజయ్ సేతుపతి సరసన సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. కాగా ఈ సినిమాను పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై ఛార్మి, పూరి జగన్నాథ్ సంయుక్తంగా నిర్మాణం చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో మరొక నిర్మాత వచ్చి చేరాడు. జేబీ మోషన్ పిచర్స్ అధినేత జెబి నారాయణ నిర్మాతగా పూరి సేతుపతి సినిమా కోసం పూరి కనెక్ట్స్ తో చేతులు కలిపారు. ఈ విషయాన్నీ అధికారికంగా ప్రకటించింది టీమ్. భారీ కాస్టింగ్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి విష్ణు రెడ్డి సీఈఓగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ లో బిజీగా ఉన్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే స్టార్ట్ కానుంది. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు 'బెగ్గర్' తో పాటు 'భవతి బిక్షామ్ దేహి' అనే టైటిల్ కూడా పరిశీలనలో ఉన్నాయి.